57349

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

నవంబర్ 23, 2008



కాపిటల్

హ్యాపీబర్త్‌డే

(2008 నవంబర్-23 నుంచి
2008 నవంబర్-29 వరకు)

బి. లిఖిత
1సం॥, నవంబర్-23
యశోద-రమణ
అనంతపురం

ఆర్. ఆదర్శ్
7సం॥, నవంబర్-24
సువర్ణ-శ్రీనివాస్
శాంతినగర్-మెదక్

ఎం. అర్జున్
4సం॥, నవంబర్-24
ప్రతిమరెడ్డి-సతీష్‌చంద్ర
హైదర్‌గూడ-హైదరాబాద్

జి. గ్రీష్మ
5సం॥, నవంబర్-25
రాజేశ్వరి-సోమశేఖర్
పశ్చిమగోదావరి

ఎం. చేతన్‌గణేష్
నవంబర్
లక్ష్మి-అప్పలరాజు
పురిటిపెంట-విజయనగరం

లక్ష్మీ జాగృతి
2సం॥, నవంబర్-26
శ్యామల-రవి
కొత్తగూడెం-ఖమ్మం

కె. మాధురి
నవంబర్-30
కమల-అప్పన్న
పెద్దాపురం-తూ॥గో

ఇ. ప్రవీణ్
6సం॥, నవంబర్-26
సునీత-బాలు
చింతపల్లి-నల్లగొండ

ఆహ్వానం

మీ చిన్నారులకు కూడా ఇలా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలని ఆశ పడుతున్నారా! అయితే ఆలస్యం ఎందుకండి! వెంటనే పోస్ట్ కార్డు తీసుకోండి. దాని మీద మీ బాబు- పాప పేరు , పుట్టిన తేదీ, నెల, సంవత్సరం, ఊరు , తల్లిదండ్రుల వివరాలు రాసి పోస్ట్ చేయండి. అన్నట్టు కార్డు పై కలర్ ఫొటో అతికించడం మరువకండి. అయితే మీ చిన్నారి వివరాలను 15 రోజుల ముందుగానే మాకు అందేవిధంగా పంపగలరు.

మా చిరునామా
హ్యాపీబర్త్‌డే, ప్రజాశక్తి
స్ట్రీట్ నెం. 1, అశోక్‌నగర్,
హైదరాబాద్.

ఒక జాబిలి కోసం...

రాకపోకలతో బంధాలు బలపడతాయి అంటారు కానీ, కొన్ని సార్లు పో(రా)కపోవడం వల్లే సంబంధాలు సజీవంగా ఉంటాయనిపిస్తోంది. వచ్చిపోవడం వల్ల పొరపొచ్చాలూ రావొచ్చు. కొండొకచో పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితీ తలెత్తవచ్చు. స్వాగతాల స్థానే ఛీఛీలు, ఆహ్వానాల స్థానే అగుపడ్డా మాట్లాడుకోకపోవడాలూ అంకురించవచ్చు. అసలు పోకపోతే ఈ దుస్థితి ఉండదు. నిత్య స్వాగతాలూ, నిండు చిర్నవ్వులూ కనబడినప్పుడల్లా కొనసాగుతాయి. ఇందుకు మన దూరపు చుట్టం చందమామ సంగతే ఉదాహరణ! 'చందమామ రావె జాబిల్లి రావె' అని యుగయుగాలుగా మనం పిలుస్తూనే ఉన్నాం. మామ రాకుండానే అల్లంత దూరంలో ఉండి వెండి వెన్నెల కురిపిస్తాడు. పిల్లల్ని, తల్లుల్ని, ప్రేమికుల్ని, సమస్త భూబంధు జనాన్ని మురిపిస్తాడు. పిలిచారు కదాని దగ్గరి చుట్టరికం కలుపుకోచూస్తే బహుశా చందమామకి ఇంత క్రేజ్ ఉండదు.

ఇప్పుడు కథ వేరు! రమ్మన్నా రాని మామ ఇంటికి మనమే బయల్దేరాం. ఇంటి గుట్టుమట్లన్నీ లాక్కురావటానికి సరంజామా సర్ది 'చంద్రయాన్'ని పంపించాం. మామ రహస్యాలు ఒక్కటొక్కటిగా బట్టబయలవుతాయి. ఇతిహాసాలూ, ఇస్తున్న గౌరవాలూ ఇకపై పాత ఖాతాలో చేరిపోతాయి. దీంతోపాటు ఒకదాని వెంట ఒకటిగా సమస్యలు క్యూ కడతాయి.

* చంద్రుడి అందచందాలు ఎంత 'అమోఘమైనవో' ఫొటోల్లో ప్రత్యక్షమయ్యాయి కాబట్టి- ఇక ఏ ప్రేమికుడూ తన ప్రేయసిని చంద్రముఖి అని పొగడలేడు. అలవాట్లో పొరపాటుగా సంబోధిస్తే- ఫలితాలూ ప్రతిస్పందనలూ 'వేరుగా' ఉండొచ్చు.

* ఖజానా ఖాళీ అయిపోయిందని తల పట్టుకున్న మన ఆర్థికమంత్రి రోశయ్యకు చంద్రమండలంపై భూములు కొంత భరోసా కలిగించవచ్చు. ఉచిత కబ్జాకు, కొనుగోలు కబ్జాకు కొత్త అవకాశం వచ్చినందుకు 'పెద్ద మనుషులు' సంతోషించవచ్చు.

* చంద్రుడు భూమి చుట్టూ తిరిగినట్టు చంద్రబాబు ప్రపంచబ్యాంకు చుట్టూ తిరిగిన సామ్యం ఉంది కాబట్టి- అదీకాక ఈ ఇద్దరికీ 'నామ' సంబంధం ఉంది కాబట్టి- చంద్రుడిపై సగంహక్కు తమ పార్టీకి ఉందని టిడిపి నేతలు గట్టిగా వాదించవచ్చు.

* మనిషికి అందనంత దూరంలో ఉండాలని నియమం పెట్టుకున్న నిత్యావసర వస్తువులు ఇకపై చంద్రమండలం దాటి పైపైకి పోతాయి.

* కట్నం అల్లుళ్ల కోరికల జాబితాలో జాబిలిపై జాగా కూడా చోటు చేసుకోవొచ్చు. దీంతో, కిందనున్న మామలకు చందమామతో శత్రుత్వం పెరగొచ్చు.

* 'చంద్రుడి' 'పేరు'ప్రఖ్యాతులు శుక్లపక్షం వెన్నెల్లా వెలిగిపోతుంటే- కాంగ్రెస్ నేతలకు మంట పుట్టవచ్చు. అది కొత్త ఆలోచనగా రగిలి రగిలి- రాజీవ్‌యానం, ఇందిరాప్రస్థానం తదితర అంతరిక్ష పథకాలు ఆవిర్భవించవచ్చు.

మామ చెంతకు వెళ్లినంతనే మమత స్థానే కలతలు!
మాయదారి మనిషివన్నీ డబ్బుతోనే కొలతలు!!

ఈ సంచికలో....

టపా	...	2
కవిత్వమ్	...	3
చూద్దామా	...	6
క్రైమ్ కథ	...	10
రుచి	...	11
బాలనేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14
కథ	...	18
సినిమా కబుర్లు	...	22
కొత్త పుస్తకాలు	...	24

ఇంకా...

ఆరోగ్యం ... 4

టాన్సిల్స్ వ్యాధి కాదు

లాహిరిలో ... 8

మనసున మల్లెల మాలలూగెనే!

మంచి పుస్తకం ... 20

మత మారణహోమంపై మహా భాష్యం

బంగారు బాల్యం

నవంబర్ 9 స్నేహలో 'బాల్యాన్ని ఆస్వాదిద్దాం'లో చక్కటి విషయాలు చెప్పారు. 'మన పిల్లల ద్వారా మనలో బాల్య మాధుర్యాన్ని చవిచూపిద్దాం చేతల ద్వారా లోకానికి' అంటూ గడిచిన బాల్య జీవితం ఇంకెన్నడూ మనకు తిరిగి రాదని, నిజంగా మనం భావిస్తాం. కానీ యవ్వనం అగ్రస్థానంలో ఉంటే తరువాతి స్థానం బాల్యానిదే. బాధ్యతలు, బరువులు లేని బాల్యం నిజంగా బంగారం లాంటిదే. కానీ నేటిరోజున కాఫీ హెూటల్లో, రోడ్లపక్కన, వీధుల్లో కొందరి బాల్యం మగ్గిపోతుందని 'అట్టమీది కథ' ద్వారా మరోసారి గుర్తు చేసినందుకు స్నేహకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఓ మంచి పుస్తకంలో మన రచయితలు- మనోగతాలు అంటూ అక్షరాల అనుభవాలను, సాహితీ ప్రముఖుల ఇంటర్వ్యూల ద్వారా పాఠకులకు సమీక్షద్వారా ఆసక్తికరమైన విషయాలను తెలియజేసిన తీరు బాగుంది. అలా ఆ పుస్తకం తీసుకురావడానికి, దాని వెనుక ఎంత కృషి ఉందో, ఎంత సమయం పట్టిందో చాలా చక్కగా వివరించారు. ప్రజాశక్తి, సాహితీ స్రవంతి, కమ్యూనిస్టు పత్రికల నిర్వహణలో తమ అనుభవాలను... కష్టనష్టాలను వెల్లడించారు. ప్రత్యేకంగా సమీక్షలో గద్దర్ గురించి, శివారెడ్డి, పెద్దిబొట్ల సుబ్బారామయ్య గురించి తెలియజేసినందుకు ధన్యవాదాలు. సైన్స్ విజ్ఞానానికి సంబంధించిన విషయాలను విజ్ఞాన వీచికలో అందిస్తున్న తీరు బాగుంది. ప్రకృతిలో జరిగే మార్పులను దృష్టిలో పెట్టుకొని కాలుష్యాన్ని తగ్గించేందుకు మన శాస్త్రవేత్తలు చేస్తున్న ఆలోచనలను విజ్ఞాన వీచికలో డాక్టర్ కాకర్లమూడి విజయ్ గారు మనకు అందించిన తీరు బావుంది. అట్టమీది కథలో బహుదేశాలలో బాలల పండుగ అంటూ వివిధ దేశాలలో జరుపుకునే బాలల దినోత్సవాలను చాలా బాగా తెలియజేశారు. అలాగే బాలల హక్కులను అందించిన తీరు బాగుంది. కార్మిక వ్యవస్థను గుర్తుచేస్తూ పేరు వేరైనా అదే బతుకు అంటూ వారిని ఇలా చేస్తే ... బాగుంటుంది అని చెప్పిన అంజనగారికి నా నమస్సులు.

కర్రా వరప్రసాద్, యలమర్రు.

ఉత్తేజపూరితం

సాహితీ ప్రముఖుల ఇంటర్వ్యూలకు సంబంధించిన పుస్తక పరిచయం ఉత్తేజపూరితంగా ఉంది. గద్దర్, రంగనాయకమ్మ, సినారె వగైరాలతో ఇంటర్వ్యూ చేసిన పుస్తకాన్ని పరిచయం చేసినందుకు ధన్యవాదాలు. ప్రజలతో మమేకమైన వారి భావ స్పందనలు అందుకోగలిగితేనే రచయిత తన బాధ్యతను నిర్వర్తించినట్లవుతుంది. 'అక్షరాలు – అనుభవాలు' కొరకు రచయితలను ఇంటర్వ్యూ చేసి సంకలనం వెలువరించిన తెలకపల్లి రవిగారికి ధన్యవాదాలు. అలాగే ఆరోగ్యానికి సంబంధించి డాక్టర్ శ్రీకాంత్ తెలిపిన అంశాలు ఉపయోగకరంగా వున్నాయి. దీనికి రెండు పేజీలు కేటాయిస్తే బావుంటుంది.

టి. శ్రీరామమూర్తి, గాజువాక.

కవిత పండింది

బాల్యాన్ని ఆస్వాదిద్దాం చక్కని అంశం. చాలా బాగుంది. బాలురు, యువకులు, వృద్ధులుగా మారిన తాతల తీరుతెన్నులు బాగున్నాయి. 'ముదురబ్బాయి' బాగున్నాడు. అందరి పండుగ అని కవిత పండించారు. శకునిమామ... సిఎస్సార్ బహుముఖ ప్రజ్ఞాశాలి గురించి సచిత్రంగా రాశారు. మన నయాగరా జోగ్ ఫాల్స్ చదువుతుంటే మాకు అక్కడికి వెళ్లి చూసినట్లే అనిపించింది. చివరి పేజీ బొద్దు పిల్లలు ముద్దుగా ఉన్నారు.

వాస్తు రామచంద్ర,
రాంజీ నగర్, నెల్లూరు.

కనువిందు చేసిన జోగ్ ఫాల్స్

అట్టమీది కథగా అంజనగారందించిన 'బహుదేశాలలో బాలల పండుగ' చదివాం. ఏఏ దేశాలలో ఎప్పుడెప్పుడు బాలల దినోత్సవాలు జరుగుతాయో వివరిస్తూ బాలల హక్కుల్ని ప్రత్యేకంగా పేర్కొనడం అభినందనీయం. విహారి అందించిన హద్దు కథ చక్కగా ఉంది. చూద్దామా శీర్షికలో జోగ్‌ఫాల్స్ విశేషాలు మాకు నయనానందకర విందు చేశాయి. కొన్ని పుస్తకాలు అపురూపంగా ఉంటాయి. వాటిని చదివి వదిలేయలేం. భద్రంగా దాచుకుని అప్పుడప్పుడు చదవాలనిపిస్తుంది. ఆ కోవలోకి వచ్చేదే ఓ మంచి పుస్తకం అంటూ పరిచయ భాగ్యం కలిగించింది 'అక్షరాలు – అనుభవాలు'. సినిమా కబుర్లు ద్వారా ఎక్కడా లభించని సమాచారం చదవగలుగుతున్నాం. 'బాల్యాన్ని ఆస్వాదిద్దాం' అంటున్న భావవిపంచికతో ఏకీభవిస్తున్నాం. కాదు బాల్యాన్ని స్మృతిలోకి తెచ్చుకున్నాం.

నేమాన సుభాష్ చంద్రబోస్,
శ్రీకాకుళం.

మరిచిపోలేని జ్ఞాపకం



అట్టమీద కథగా ప్రచురించిన బాలల పండుగ గురించి అందజేసిన అంజనగారికి కృతజ్ఞతలు. సినిమా కబుర్లలో ఆనాటి బాల నటీనటులు, ఆనాటి బాలీవుడ్ తారలుగా అభిమానుల్లో స్థానం సంపాదించుకున్న తారలను ఈ వారం స్నేహ అందించినందుకు థ్యాంక్స్. చలన చిత్ర రంగంలో పౌరాణిక పాత్రలు, నాటకాలు ఇలా ఎన్నో చిత్రాలు చేసిన చిలకలపూడి సీతా రామాంజనేయులు (సిఎస్సార్)ది మరిచిపోలేని జ్ఞాపకం. ఇంత మంచి మనిషిని పరిచయం చేసినందుకు డా॥జె.పి వైద్యగారికి అభినందనలు. జోగ్ ఫాల్స్ అందాలు, జలపాతాల పరవళ్లు, పారుతున్న ఏరు చాలా బాగుంది. అద్భుతమైన ప్రదేశాలు చూడదగినవి. బొద్దుగా ఉన్న బుజ్జాయిలను చూస్తే ఎత్తుకోవాలనిపించింది. క్రైమ్ కథ బాగుంది. స్నేహ ద్వారా చాలా విషయాలు తెలియజేస్తున్నారు.

అనుపోజు సంతోషి నాగరాజు,
విజయనగరం.

వీరి వీరి గుమ్మడి పండు

వీరి పేరేమి?

ఈ ఫోటో ఓ ప్రముఖ పాప్ గాయకుడిది. ఎవరో తెలియాలంటే 21 వ పేజీ చూడండి.

దుర్భర (అ) దృశ్యం

కటుకోఝ్వల రమేష్

కళ్లల్లో వొత్తులేసుకుని
ఓ జీవితకాల నిరీక్షణ
అంతా కోల్పోయాక
అంటరాని వసంతం
ఎన్ని రంగుల్ని పులుముకుందో....
కళ్లల్లో పొదుచుకున్న
ఇంద్రధనుస్సులు
కన్నీళ్లై రాలిపోతున్నాయి
నేలలో ఇంకిన దుఃఖం
మట్టి వాసనై
వొళ్లంతా అలుముకుంటుంది
మనసును గట్టిగా పిండుకుంటే
బాధల సమూహాలే అన్నీ
ఎందుకీ పరాధీనత!?
నా వెనుక
ఏడు తరాల్ని ప్రశ్నించాల్సినపుడు
రోజూ భుజం తట్టే
నా సహవాసి
ఆక్రోశంగా..ఆవేశంగా..
పుటలు పుటలుగా నన్ను
తరుముతూనే వున్నాడు
మెదడు పొరల్లో.. గుండె అరల్లో..
పరుగెత్తీ.. పరుగెత్తీ..
నా కలం ఇప్పుడు
తిరుగుబాటును లిఖిస్తోంది
అరాచక దృశ్యంపై అక్షరాన్ని సంధిస్తుంది
... ...
ఓ చిన్నారి మరణ మృదంగపు
దీర్ఘ శ్రుతి నా ఎదుటే
నవ్వుల పువ్వుల్ని చిదుముతూ
పసి మొగ్గలపై బూచీల పంజా
బీభత్సంగా భయానకంగా
భూమ్మీదే ప్యాండిమోనియం
ఖాళీ మెదళ్లన్నీ అక్కడే
వికృతంగా విశృంఖలంగా

పరం పరానుగత స్మృతిలో
అన్‌రికార్డెడ్ దుర్భర దృశ్యం
అస్పష్టంగా అనాకారంగా
ది గ్రేట్ ఎస్కేప్‌గా
ఆలీబాబా నలభై దొంగలు
అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ...

పచ్చని ప్రపంచంలో...

సాదనాల వేంకటస్వామి నాయుడు

పచ్చని ప్రపంచం అంచున
పాలపిట్టను చూసినపుడు
విరగ్గాసిన జాంచెట్టు కొమ్మల
మధ్యన తళుక్కుమన్న
రామచిలుకను పలకరించినపుడు
వేపపూతల గుత్తుల్లో
మావి చివురుల మూలల్లో
కోయిలమ్మ కమ్మని పాట విన్నప్పుడు
పల్లవించిన నర్తకిలా
ప్రవహించే నదిని చూసినప్పుడు
పిండారబోసిన వెన్నెల్లో
నిండార నిలబడి ఆడినప్పుడు
పల్లెసీమలో గోధూళి వేళలో
పశువుల మందలు పరవశిస్తున్నప్పుడు
కృత్రిమ సౌందర్యాలు కనుమరుగై
ప్రకృతి అందాలు అలరిస్తున్నప్పుడు
మనోమాలిన్యం మాయమౌతుంది
మానసిక ఆరోగ్యం వెల్లివిరుస్తుంది!



టాన్సిల్స్.... వ్యాధి కాదు !

డాక్టర్ బి.సుస్మిత,
ఇఎన్‌టి వైద్య నిపుణులు,
ప్రైమ్ హాస్పిటల్స్, అమీర్‌పేట్
హైదరాబాద్. ఫోన్ : 9848536124



టాన్సిలైటిస్ ఎక్కువగా పిల్లలకు వచ్చే అవకాశముంది. పిల్లలను ఆరోగ్యకరమైన పరిసరాల్లో ఉంచాలి. పరిశుభ్రమైన ఆహారం, స్వచ్ఛమైన తాగునీరు ఇవ్వాలి. వాయుకాలుష్య పరిసరాల్లో, అపరిశుభ్ర ప్రాంతాల్లో వుండకుండా జాగ్రత్త వహించాలి. గొంతు ఇన్‌ఫెక్షన్లు లేకుండా చూసుకోవాలి. జలుబు, శ్వాస సంబంధ వ్యాధులను గుర్తించి తొలిదశలోనే జాగ్రత్తలు తీసుకోవాలి. టాన్సిలైటిస్ ప్రారంభదశలో ఉన్నప్పుడు గోరువెచ్చని నీళ్లలో ఉప్పు కలుపుకుని పుక్కిలించడంతో ఉపశమనం లభిస్తుంది. డాక్టర్ సలహా మేరకు మందులు వాడాలి. తగినంత విశ్రాంతి తీసుకోవాలి. వేడి ద్రవాహారం తీసుకోవాలి. టాన్సిలైటిస్ దీర్ఘకాలంగా ఉన్నప్పుడు, తరచుగా వస్తున్నప్పుడు ఆపరేషన్ చేసి టాన్సిల్స్ తీసియ్యాలి. లేకుంటే మరిన్ని సమస్యలు తలెత్తుతాయి.

గొంతుకు వచ్చే ప్రతి సమస్యను టాన్సిలైటిస్‌గానే భావిస్తారు. గొంతు నొప్పి, ఆహారం మింగలేకపోవడం లాంటి ఇబ్బందులు టాన్సిల్స్ వాపు వల్లే గాక ఇతర కారణాల వల్ల వస్తాయి. జలుబు, జ్వరం, ఎలర్జీలు, గ్యాస్టిక్ ట్రబుల్, గొంతు ఇన్‌ఫెక్షన్లు, మద్యపానం, ధూమపానం, ఫంగల్ ఇన్‌ఫెక్షన్ల వల్ల గొంతు నొప్పి వచ్చే అవకాశం ఉంది. గొంతు నొప్పి అంటే టాన్సిల్స్ వల్ల వచ్చిందని అనుకోకుండా ఇతర కారణాలను కూడా కనుక్కోవాలి.

గొంతు నొప్పితో ప్రారంభం

టాన్సిల్స్‌కు ఇన్‌ఫెక్షన్ సోకి టాన్సిలైటిస్ వ్యాధిగా మారినప్పుడూ గొంతు నొప్పి ఎక్కువగా ఉంటుంది. పొడిదగ్గు లేక కఫంతో కూడిన దగ్గు వస్తుంది. మింగడం కష్టమవుతుంది. గొంతు నొప్పితోపాటు మెడనొప్పి, చెవినొప్పి కూడా వస్తుంటాయి. ప్రత్యేకించి టాన్సిల్స్‌కు ఇన్‌ఫెక్షన్ సోకి టాన్సిలైటిస్ వచ్చినప్పుడు మెడ భాగంలో లింఫ్‌గ్రంథుల వాపు కనబడుతుంది. మెడ భాగంలో బిళ్లలు కట్టినట్టె నొప్పి వస్తుంది.

జలుబు, జ్వరం

టాన్సిలైటిస్ వచ్చినప్పుడు చాలాసార్లు జలుబు చేస్తుంది. జ్వరం కూడా వస్తుంది. ముక్కుద్వారా గాలిపీల్చుకోవడం కష్టమవుతుంది. సాధారణంగా చిన్నపిల్లల్లో ఎడినాయిడ్స్ వాచినప్పుడు ముక్కు ద్వారా గాలిపీల్చుకోవడం కష్టమై నోటితో పీల్చుకుంటారు. టాన్సిల్స్‌లో తయారైన చీము, వ్యాధికారక క్రిములు లాలాజలం మింగినప్పుడు లేదా ఆహారం, నీళ్ల ద్వారా కడుపులోకి వెళ్తే కడుపు నొప్పి పుట్టి వాంతులు కూడా అవుతాయి. తరచుగా జలుబు చేయడం, ఆహారం సరిగా తీసుకోకపోవడం, నీరసంగా ఉండటం, తలనొప్పి లాంటివి కనిపిస్తాయి. టాన్సిల్స్ లోపల, చుట్టుపక్కల గొంతులోని ఇతర భాగాల్లో చీము చేరి గూడుకడుతుంది. మధ్య చెవిలో చీము రావచ్చు. టాన్సిల్స్ ముక్కు సంబంధిత గాలి గదుల్లోకి చేరి బ్రాంకైటిస్ మొదలైన శ్వాసకోశ వ్యాధులు రావచ్చు. కీళ్ల వ్యాధులు, గుండె జబ్బులు, మూత్రపిండాల వ్యాధులు రావచ్చు.

పిల్లల్లో ఎక్కువ

టాన్సిలైటిస్ ఎక్కువగా పిల్లలకు వచ్చే అవకాశముంది. పిల్లలను ఆరోగ్యకరమైన పరిసరాల్లో ఉంచాలి. పరిశుభ్రమైన ఆహారం, స్వచ్ఛమైన తాగునీరు ఇవ్వాలి. వాయుకాలుష్య పరిసరాల్లో, అపరిశుభ్ర ప్రాంతాల్లో వుండకుండా జాగ్రత్త వహించాలి. గొంతు ఇన్‌ఫెక్షన్లు లేకుండా చూసుకోవాలి. జలుబు, శ్వాస సంబంధ వ్యాధులను గుర్తించి తొలిదశలోనే జాగ్రత్తలు తీసుకోవాలి. టాన్సిలైటిస్ ప్రారంభదశలో ఉన్నప్పుడు గోరువెచ్చని నీళ్లలో ఉప్పు కలుపుకుని పుక్కిలించడంతో ఉపశమనం లభిస్తుంది. డాక్టర్ సలహా మేరకు మందులు వాడాలి. తగినంత విశ్రాంతి తీసుకోవాలి. వేడి ద్రవాహారం తీసుకోవాలి. టాన్సిలైటిస్ దీర్ఘకాలంగా ఉన్నప్పుడు, తరచుగా వస్తున్నప్పుడు ఆపరేషన్ చేసి టాన్సిల్స్ తీసెయ్యాలి. లేకుంటే మరిన్ని సమస్యలు తలెత్తుతాయి.



అపోహలు వీడాలి

టాన్సిల్స్ పట్ల చాలా మందికి అనేక సందేహాలు, అపోహలు ఉంటాయి. టాన్సిల్స్ ఆపరేషన్ ఎప్పుడు చేయించుకోవాలి? దీని వల్ల ఇబ్బందులు కలుగుతాయా? అని సందేహిస్తుంటారు. టాన్సిల్స్‌కు కలిగే ఇన్‌ఫెక్షన్ల వల్ల వచ్చే వ్యాధిని టాన్సిలైటిస్ అంటారు. అంతే తప్ప టాన్సిల్స్ అనేది వ్యాధి కాదు. టాన్సిల్స్‌కు ఇన్‌ఫెక్షన్ సోకి తీవ్రమైనా, దీర్ఘకాలంగా ఉన్నా, తరచూ వస్తున్నా, ఆపరేషన్ చేసి తొలగించాలి. లోకల్ అనస్తీషియా లేదా జనరల్ అనస్తీషియా ఇచ్చి టాన్సిల్స్ ఆపరేషన్ చేస్తారు. టాన్సిల్స్ ఆపరేషన్‌తోపాటు కొన్నిసార్లు ఎడినాయిడ్స్ ఆపరేషన్ కూడా అవసరం కావచ్చు. టాన్సిల్స్ ఆపరేషన్ వల్ల వ్యాధి నిరోధక శక్తి పోతుందనడం కేవలం అపోహ మాత్రమే. టాన్సిల్స్ ప్రమాదకరమైనవని కొందరు భావిస్తే టాన్సిల్స్‌కు వ్యాధి రాకున్నా ఆపరేషన్ చేసి తీసెయ్యడం అవసరం అని కొందరు భావిస్తారు. పిల్లలు సరిగా ఎదగకపోతే టాన్సిల్స్ ఆపరేషన్ చేస్తే పెరుగుతారనే నమ్మకం కూడా ఉంది. ఇవన్నీ కేవలం అపోహలు మాత్రమే. మందుల వల్ల తగ్గకుండా దీర్ఘకాలం ఉండే టాన్సిలైటిస్‌ను క్రానిక్ టాన్సిలైటిస్ అంటారు. క్రానిక్ టాన్సిలైటిస్ ఉన్నప్పుడు మాత్రమే టాన్సిల్స్ ఆపరేషన్ చేయాల్సి ఉంటుంది. ఇతరత్రా కారణాల వల్ల టాన్సిల్స్ ఆపరేషన్ అవసరం అంతగా ఉండదు.

ఇంతకు ముందు ఎప్పుడూ లేనిస్పెషల్ ఆఫర్

ఈ అద్భుత అవకాశం 2500 మందికి మాత్రమే.

రూ.510/- ల ఇంగ్లీష్ కోర్సు రూ.200/- లకే

మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1		డివిజన్-2		డివిజన్-3		ఇవన్నీ
రూ.130/-	+	రూ.170/-	+	రూ.210/-	=	రూ.200/-

డివిజన్-1 ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ. 130/-

డివిజన్-2 తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ. 170/-

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్ళు తాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ. 210/-

4 కోర్స్ గిఫ్ట్ పుస్తకాలు ఫ్రీ
(4 ఇన్ 1 పోకెట్ సైజులో)

1. వర్డ్ పవర్ (ఆంగ్ల పదాల అద్భుత శక్తి)
2. లెటర్ రైటింగ్ ప్రాక్టీస్ (ఇంగ్లీష్‌లో ఉత్తరాలు వ్రాసే పద్ధతి)
3. వెర్బ్స్ డిక్షనరీ (క్రియలు - వాటి రూపాలు)
4. సినానిమ్ & యాంటోనిమ్స్ డిక్షనరీ (ఆంగ్ల సమాన పదాలు & వ్యతిరేక పదాలు)

గిఫ్ట్ పుస్తకాల సైజు 9 cm X 11 cm లోనూ, కోర్స్ మెటీరియల్ సైజు 18cm x 24cm లోనూ, డైరీ సైజు 12 cm X 17.5 cm లోనూ (ఆఫ్‌సెట్ మల్టీకలర్ కవర్‌తో) ఉంటాయి. విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతీ సంవత్సరానికి క్రొత్త డైరీగా ఉపయోగించుకునే విధంగా ప్రత్యేకంగా రూపొందించబడిన డైరీ. ఈ కోర్స్ తరువాత కూడా కొన్ని కోర్స్‌లు కలవు. వాటిని మీకు నియమిత నామ మాత్రపు ఫీజుతో పంపడం జరుగుతుంది.

కొత్త సంవత్సర కానుక



STUDENTS' ENGLISH INSTITUTE

Post Bag No. 8569,
New No. 203,(D) Habibullah Road, T.Nagar, Chennai - 17.

నాకు ప్రస్తుతం రూ.510/-లు విలువగలిగిన ఇంగ్లీష్ కోర్సు, ఒక డైరీ మరియు 4 ఉచిత పుస్తకాలు ఇవన్నీ కలిపి కేవలం రూ. 200/- లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.
(మీ చిరునామా స్పష్టంగా అర్థమయ్యేలా ఇంగ్లీష్‌లో వ్రాయండి. లేనిచో కోర్సును పంపుటకు వీలుపడదు)

4734-122

స్పెషల్ ఆఫర్ కూపన్.

Name: ....

Address: ....

....

.... Pincode: ☐☐☐☐☐☐

చూద్దామా...

గ్రాండ్ కనియన్

అఖండ లోయ

ఉత్తర అమెరికాలో నైరుతి దిశలో ఉన్న గ్రాండ్ కనియన్ (పెద్ద లోయ) అద్భుతమైన, అఖండమైన లోయ అరిజోనా రాష్ట్రంలో ఉంది. ఏడు సహజసిద్ధమైన వింతల్లో గ్రాండ్ కనియన్ ఒకటి. అటువంటి అద్భుతమైన గ్రాండ్ కనియన్‌ను చూడాలని మా పిల్లలతో కలిసి వెళ్లాం. లాస్ ఏంజిల్స్ నుండి కారులో ప్రయాణం. గ్రాండ్ కనియన్ గ్రామం చేరటానికి 8 గంటలు పట్టింది. అక్కడ హైవే స్పీడు ఎక్కువగా వుంటుంది కదా మరి. అమెరికాలో ఏ కొత్త చోటుకు వెళ్లాలన్నా మొదట వాతావరణం చూసుకుంటారు. మ్యాప్‌లు (పెట్రోల్ బంకుల్లో దొరుకుతాయి) కొనుక్కుని, డ్రైవ్ చేసేటప్పుడు (ఎవరినీ దారులు అడగరు) సులభంగా వుంటుందని. వీలైతే జి.పి.ఎస్ (గ్లోబల్ ప్రోసెసింగ్ సిస్టమ్) కూడా తీసుకుంటారు. హైవే నంబర్లు, ఎగ్జిట్స్ నంబర్లు స్పష్టంగా వుంటాయి. ఇకపోతే నెవాడా ప్రాంతం అంతా ఎడారి. అంతా డ్రైలాండ్స్. పొడి వాతావరణం.


హూవర్ డామ్.

ముక్తవరం వసంత కుమారి

మొత్తంమీద నెవాడా, ఆరిజోనా రాష్ట్రాల సరిహద్దు ప్రాంతానికి చేరుకున్నాం. అక్కడి అద్భుతమైన పెద్ద హూవర్ డామ్ చూసి ఆశ్చర్యపోయాం. దాని నిర్మాణ శైలి అద్భుతంగా ఉంది. కాఫ్‌మాన్ ఆధ్వర్యంలో దీనిని నిర్మించారు. బౌల్డర్ సిటీలో ఉంది కాబట్టి బౌల్డర్ డామ్ అని కూడా అంటారు. ఈ డామ్‌ను 1931-1935 సంవత్సరంలో కొలరాడో నది మీద కట్టారు. అయితే ఇక్కడ ఓ విషయం తప్పనిసరిగా చెప్పుకోవాలి. 1930-31వ సంవత్సరంలో ఆర్థిక సంక్షోభం లో కొట్టుకుపోతున్న ప్రజలకు కొత్త ఉద్యోగాలు కల్పించడానికి ఈ డామ్ ప్రారంభించారట (ఇదంతా చెప్తోంటే ఇప్పటి అమెరికా పరిస్థితులు గుర్తుకొస్తున్నాయి కదా. అదేనండీ "ఆర్థిక సంక్షోభం"... ఇంత పెద్ద విషయాన్ని ఎలా మర్చిపోతాంలెండి!). అంతేకాదండోయ్! కార్మికుల కుటుంబాలకు ఇళ్లు కూడా కట్టించారట రాగ్‌టౌన్‌లో. అయితే బౌల్డర్ సిటీలో జూదంగానీ, మద్యపానంగానీ నిషేధం ఆరోజుల్లో. అందుకని పక్కనే విలాసాలకు, వినోదాలకు ఒక గ్రామం నిర్మించారు కార్మికులకోసం. అదే ఇప్పటి లాస్‌వేగాస్ సిటీగా ప్రపంచంలోనే ఒక పెద్ద జూదనగరంగా ప్రసిద్ధి చెందింది.

నెవాడా, ఆరిజోనా రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంలో ఒక టైమ్ జోన్‌ను ఏర్పాటుచేశారు. మొదట ఇక్కడ ఆనకట్ట, పవర్ ప్లాంట్ కూడా గోదాముల్లాగా ఉండేవట. ఇంత ప్రతిష్ఠాత్మకమైన కట్టడం చూపరులను ఆకట్టుకునే విధంగా ఉండాలని పలువురు విమర్శించటంతో లాస్ ఏంజిల్స్‌కు చెందిన ఆర్కిటెక్టు గార్డన్ బి. కాఫ్‌మాన్ వీటిని డిజైన్ మార్చి ఇప్పుడు కనిపిస్తున్న



ఆరిజోనా టైమ్/నెవాడా టైమ్


ప్రకృతి వేసిన వర్ణ చిత్రం ఈ రాతి పొరలు


డిసర్ట్ వ్యూ వాచ్ టవర్

ఆకారంలో రూపకల్పన చేశాడు. ఇప్పుడక్కడ ఆరిజోనా టైమ్/నెవాడా టైమ్ కూడా కనిపించే విధంగా గడియారాలున్నాయి (అమెరికాలో 3 టైమ్ జోన్లున్నాయి).

అక్కడి నుండి నాలుగు గంటలు ప్రయాణం చేసి గ్రాండ్ కనియన్ గ్రామానికి చేరుకునేటప్పటికి చీకటిపడింది. రాత్రి పూట డ్రైవ్ చేస్తూ కారులో ఒకటేమని జోకులు. గ్రాండ్ కనియన్‌లో (ఆ పెద్ద అగాధంలో) నేరుగా పడిపోతామని, ఇంకా ఒక్క లైట్ గానీ, ఇల్లుగానీ కనిపించక దట్టమైన చీకటిలో కొట్టుకుపోతున్నామని జోకులేసుకోవడం మర్చిపోలేం. ఇప్పటికీ ఆ రంగుల లోయ కళ్లలో కనిపిస్తోంది. ప్రకృతిలో ఎన్ని అద్భుతాలు వున్నాయో మనకోసం అనుకోకుండా ఉండలేము. అక్కడ కలప దుంగలతో కట్టిన రెస్టారెంట్‌లో తిని, అడవిలాంటి ప్రదేశంలో పాత దుంగలతో కట్టిన హోటల్‌లో బస చేశాం. బయటికి అలా కనిపించినాగానీ, లోపల అద్భుతంగా ఆధునిక సౌకర్యాలతో బావుంది.

తెల్లవారుఝామున లేచి కాలకృత్యాలు తీర్చుకుని ఎప్పుడెప్పుడు చూద్దామా గ్రాండ్ కనియన్ని అని ఆత్రుతతో బయలుదేరాం. ఆ గ్రాండ్ కనియన్ గ్రామానికి ఐదారు మైళ్ల దూరంలో సౌత్ రిమ్ ప్రారంభమౌతుంది.

రంగురంగుల రాతిపొరలు

కొలరాడో నది ఆరిజోనా రాష్ట్రంలో ప్రవహిస్తుంది. కొలరాడో పీఠభూమిని ఆరువేల సంవత్సరం నుండి రాతిపొరలను కోసుకుంటూ, అఖండమైన లోయ ఏర్పడింది. ఈ కనియన్ 227 మైళ్ల పొడవు, 29 మైళ్ల వెడల్పు, 6000 అడుగుల లోతు (1.8కి.మీ) వుంటుంది. అద్భుతమైన అఖండ లోయ ఎరుపు, పసుపు, గోధుమ, ఆకుపచ్చ వంటి అన్ని రంగులు కలబోసిన రాతి పొరలు దిగుడు మెట్లలాగా వుంటాయి. విశాలంగా వున్న ఆ లోయను చూద్దానికి రెండు కళ్లూ చాలవనిపిస్తుంది. సూర్యకిరణాలు ఆలోయలోని రాతి పలకలపై పడి పరావర్తనం చెందిన దృశ్యం అమోఘంగా వుంటుంది. సరిగ్గా ఆలోయ మధ్యలో కొలరాడో నది యాభై మైళ్ల వేగంతో ప్రవహిస్తుంటుంది. ఈ నదీ ప్రవాహం ఒక్కో చోట ఒక్కో విధంగా ఉంటుంది. నదీ ప్రవాహాన్ని టెలిస్కోప్ ద్వారా చూడగల్గుతాము. ప్రవాహ ఉధృతికి ఎంతో మంది బలయ్యారని చెప్తారు.

పడమర నుండి ఏర్పడిన లోయ, తూర్పు నుండి ఏర్పడిన లోయ కలిసి ఒక అఖండమైన అద్భుతమైన లోయగా ఏర్పడడానికి 40,000 సంవత్సరాలు పట్టిందని పరిశోధకులు చెప్తున్నారు. ఈ లోయలో జరిగిన భౌగోళిక మార్పులు ఎన్నో పరిశోధనలకు ఆలవాలమైంది. ఇందులో కనిపించే రాతి పలకల మీదకు గుర్రాలమీద కూడా వెళ్లి వస్తుంటారు. కాలి నడకన దిగి సాహసాలు చేసే వాళ్లూ వుంటారు. పడమర వైపు వంగి వున్న ప్రదేశాన్ని "కైబాల్ అక్క" అంటారు.

సౌత్ రిమ్ (దక్షిణపు అంచు) అంతా చారిత్రాత్మకమైన కట్టడాలు ఎక్కువగా కనిపిస్తాయి. గ్రాండ్ కనియన్ గ్రామానికి 27 మైళ్ల దూరంలో డిసర్ట్ వ్యూ వాచ్ టవర్ వుంది. అక్కడ చూడదగిన ముఖ్యమైన ప్రదేశాలలో ఇది ఒకటి. ఇది 74 అడుగుల నాలుగంతస్తుల రాతి భవనం. ఈ టవర్ మీద నుండి చూస్తే గ్రాండ్ కనియన్ అద్భుతంగా కనిపిస్తుంది. ఈటవర్ కింది భాగంలో పూర్వ నేటివ్ అమెరికన్ల సంస్కృతీ సంప్రదాయాలకు సంబంధించిన వస్తువులు, వారు వాడిన వస్తువులు, పెద్ద పెద్ద కర్రలతో చేసిన పాత్రలు, పెద్ద కలప దుంగలతో చేసిన కుర్చీలు, పడక మంచాలు, అలంకరణ వస్తువులు, ఇసుకతో చేసిన పెయింటింగు లాంటి అపురూప వస్తువులను


స్కైవాక్

చూడొచ్చు. ఇక్కడ ఎరుపు, ఆకుపచ్చ, కాఫీ రంగు రాళ్లు అమ్ముతారు. ఇవి ఎంత నున్నగా వుంటాయంటే... పాలిష్ పట్టారేమో అన్నంతగా. కానీ ఇవి పాలిష్ చేయనివి, సహజసిద్ధమైనవి అంటారు. మనసు కట్టిపడేసే మరో ప్రదేశం స్కైవాక్. స్కైవాక్ గుర్రం నాడా ఆకారంలో ఉంటుంది. ఇక్కడ మరింత ముందుకు వెళ్లి చూద్దానికి గ్లాస్ లాంటిది ఏర్పాటు చేశారు. 4000 అడుగుల ఎత్తులో వుంటుంది. దాని మీద నుండి చూస్తే, ఆ అగాధంలో నడుస్తున్నామా అనిపించేంత అద్భుతమైన అనుభూతి కలుగుతుంది.

టెలిస్కోప్ నుండి చూసే దానికంటే హెలికాప్టర్‌లో సౌత్‌రిమ్ (దక్షిణపు అంచు) నుండి నార్త్‌రిమ్ (ఉత్తరపు అంచు) వైపు వెళితే కొలరాడో నదిని బాగా దగ్గరగా చూడొచ్చు. 6000 అడుగుల లోతున్న అగాధంలో పారే కొలరాడో నది ఉధృతిని అంత దగ్గరగా (హెలికాప్టర్‌లో) చూసినపుడు మన మనసులో చెప్పలేని అనుభూతి కలుగుతుంది. ప్రకృతి ఒడిలో ఒదిగిన పసిబిడ్డలాగా పరవశించి పోతాం. అసలు అదో దివ్యానుభూతి.

హెలికాప్టర్‌లో వెళ్లాలంటే సౌత్‌రిమ్‌కు 7 మైళ్ల దూరంలో ఎయిర్‌పోర్టు దగ్గర మనం 100 డాలర్లు కట్టి పేరు రిజిష్టరు చేయించుకోవాలి. అధికారులు ఒక బాడ్జీ ఇస్తారు. రిస్క్ ఫ్యాక్టర్స్‌ను అధిగమించి హెలికాప్టర్‌లో వెళ్లడం ఒక అడ్వంచెర్ లాగా అనిపించింది. అయితేనేం అటువైపు నార్త్‌రిమ్‌కు వెళ్లి అక్కడి దృశ్యాలు చూసినప్పుడు మాత్రం అవన్నీ మర్చిపోతాం. అక్కడ యురోపియన్ వలసదార్లు (నేటివ్ అమెరికన్స్), స్పానిష్ ప్రజలు, రకరకాల ప్రజల సంస్కృతుల ఆనవాళ్లు ఇంకా కనిపిస్తాయి. శివ, విష్ణు, బుద్ధ, కృష్ణాలయాలు, తోరా టెంపుల్స్, కొండ జాతులు పూజించే విగ్రహాలు కనిపిస్తాయి. పైగా పరవళ్లు తొక్కే కొలరాడో నదిని, దాని ప్రవాహ హోరును చూసి పరవశించిపోతాం. అయితే హెలికాప్టర్ నుంచి వచ్చే ధ్వని కాలుష్య నివారణకు చెవులకు హెడ్‌లాక్స్ పెట్టుకుని బెల్టులు బంధించుకుని అరచేతిలో ప్రాణాలు పెట్టుకున్నామని తిరుగు ప్రయాణంలో తెలుస్తుంది. అయినా ఆ అనుభూతే వేరు.

లాహిరి లాహిరిలో...

మనసున మల్లెల మాలలూగెనే! ఎంత హాయి ఈ రేయి నిండెనే!!



నీవు వచ్చేవని నీ పిలుపే విని.. కన్నుల నీరిడి కలయ జూసితిని... మధుర మనోజ్ఞంగా మనసును తాకే చరణాలు 'మల్లీశ్వరి'ని గుర్తు చేయకుండా వుంటాయా? కాస్తంత ప్రౌఢగా వున్నా అల్లరి తనంతో దాన్ని కప్పేసి కంగున పాడే భానుమతి- ఆమె పక్కనే కలల సుందరుడిలా ఎన్టీరామారావు- ఘంటసాల గాత్రంలో దేవుల పల్లి వారి లేఖిని.. అన్ని కలిసిన కళాఖండం- అమృత భాండం- మల్లీశ్వరి, సృష్టికర్త బిఎన్‌రెడ్డి. తెలుగు చలన చిత్ర రంగంలో కళా తపస్వి బిరుదును సార్థకం చేసుకున్న చిరయశస్వి...

పీపీ

తీసిన పదకొండు చిత్రాలలోనూ కళాత్మక విలువలకు పట్టం కట్టిన ప్రజ్ఞాశాలి బి.ఎన్.రెడ్డి. చూపించడానికైనా ఒక్క తప్పు దొరక్కుండా అత్యంత బాధ్యతా యుతంగా పకడ్బందీగా కథ, కథనం, దర్శకత్వం నడిపించిన దీక్షా దక్షుడు. ఆయన తీసిన చిత్రాలన్ని పాఠ్య పుస్తకాలు, ప్రమాణాలకు పర్యాయపదాలు. 1908 నవంబరు 16న కడప జిల్లా కొత్తపల్లెలో పుట్టిన బొమ్మిరెడ్డి నరసింహారెడ్డి మూడవ ఏట వీధి భాగవతుల పాటను విని పరవశించి పోయాడు. బళ్లో చదివేప్పుడు ప్రతాపరుద్రీయం చూసి నాటకాలపై మక్కువ పెంచుకున్నాడు.వ్యాపారం కోసం వంగ దేశపు రాజధాని కలకత్తా వెళ్లినా కళా పిపాస వదులుకోలేకపోయాడు. పైగా అక్కడ భారతీయ నాటకాలతో పాటు పాశ్చాత్య ఒపేరాలు వగైరాలు కూడా చూశాడు. తిరిగి వచ్చి రంగస్థలంపై బొబ్బిలి యుద్ధం, వరవిక్రయం వంటి నాటకాల్లో నటించాడు. మద్రాసులో ఆ నాటక ప్రదర్శన ప్రేక్షకుల్లో మహాత్ముడు వుండటం, స్వయంగా అభినందించడం ఆయన అద్భుత ప్రతిభకు నీరాజనాలు. కళారంగంలో.. ఇంత దాకా వచ్చాక ఆగడం ఎలాగూ వుండదు కదా.. పైగా ఆ సమయంలోనే దర్శక దిగ్గజం హెచ్.ఎం.రెడ్డి మార్గదర్శకత్వం లభించింది.

నాటకంగా ప్రసిద్ధికెక్కిన రంగూన్‌రౌడీ ఆధారంగా హెచ్ఎంరెడ్డి 'గృహలక్ష్మి' చిత్రం తీశారు. బిఎన్ ఈ చిత్రానికి సహ నిర్మాత సహాయ దర్శకుడు కూడా. ఆ చిత్రం ఆర్థికంగా అఖండ విజయం సాధించింది కాని హెచ్ ఎంరెడ్డి బాక్సాఫీసు ఫార్ములాలను ప్రయోగించడం బిఎన్‌కు మింగుడు పడలేదు. దాంట్లో ఒక రస గుళిక లాంటి శృంగార ఘట్టాన్ని చిత్రించడాన్ని వ్యతిరేకించిన బిఎన్ షూటింగునే బహిష్కరించారు. 1939లో తన వాటా తీసుకుని బయటకు వచ్చేశారు. స్వంతంగా వాహినీ సంస్థ స్థాపించి తెలుగు చిత్రాలలో స్వర్ణయుగానికి నాంది పలికారు. బిఎన్ ప్రభావం ఎంతటిదంటే ఆయన రాగానే కెవిరెడ్డి,కమలాకర కామేశ్వరరావు వంటివారంతా హెచ్ఎంరెడ్డిని వదలి ఆయనతో వచ్చేశారు. వీరందరినీ కలుపుకొని బిఎన్ నాగయ్య- కాంచనమాలతో 'వందేమాతరం' తీశారు. ఇప్పటికి డెబ్బయ్ ఏళ్ల కిందటే ఆ చిత్రం ఆధునికతనూ చైతన్యాన్ని చాటిచెప్పింది. స్వతహాగా కళాకారుడే కాక సాంకేతికాంశాలపైనా ఎంతో శ్రద్ధగల బిఎన్ అప్పటికి అగ్రకథానాయకుడైన నాగయ్యతో తీసిన వందేమాతరం జాతీయోద్యమ నేపథ్యాన్ని కూడా ప్రతిబింబించింది. విశ్వవ్యాపిత ఆర్థిక మాంద్యం కారణంగా పెరిగిన నిరుద్యోగ సమస్యనూ వరకట్న సమస్యనూ కూడా దానిలో చిత్రించి సామాజిక స్పృహ చాటుకున్నారు.

బిఎన్ ఏ చిత్రం తీసినా ఒక సామాజిక కోణం వుంటుంది. వితంతు పునర్వివాహంపై 'సుమంగళి' తీశారు. దానికి సమాంతరంగా వైవిరావు తీసిన 'మళ్లీ పెళ్లి'లో కొన్ని జన రంజక అంశాలున్నందువల్ల విజయవంతమవగా 'సుమంగళి' విఫలమైంది. కాని బిఎన్ తన పంథా మార్చుకోలేదు.

నాటికి నేటికి మర్చి పోలేని 'దేవత' బిఎన్ కూ నాగయ్యకూ కూడా మరో మైలురాయి. 1941లో విడుదలైన ఈ చిత్రం ఆంధ్ర కర్ణాటకలలో రజతోత్సవాలు జరుపుకొంది. బెర్నార్డ్ షా నాటిక పిగ్మాలియన్ ఆధారంగా ఒక పత్రికా సంపాదకుడు (నాగయ్య) కథానాయకుడుగా తీసిన 'స్వర్గసీమ' మరో పెద్ద విజయం. ఈ చిత్రంలోనే భానుమతి వాంప్‌గా పాడిన 'ఒహోహో పావురమా...' ఇప్పటికీ ఆకట్టుకునేట్టు వుంటుంది. బిఎన్ చలన చిత్ర జీవితంలోనే గాక తెలుగు సినిమా చరిత్రలోనూ ఆ మాటకొస్తే భారతీయ సినిమా రంగంలోనూ అత్యుత్తమ శ్రేణికి చెందిన సినిమా 'మల్లీశ్వరి'(1951). అప్పట్లో బాగా ప్రాచుర్యంలో వున్న ఇలస్ట్రేటెడ్ వీక్లీలో వచ్చిన ఒక కథనూ, భారతిలో బుచ్చిబాబు రాసిన కథనూ కలిపి తొలిసారి కృష్ణశాస్త్రితో మాటలు ఆటలు రాయించి ప్రేక్షక జనాన్ని వుర్రూతలూపారు. 'పిలిచినా బిగువటరా, ఔనా నిజమేనా, ఆకాశవీధిలో హాయిగా ఎగిరేవు, మనసున మల్లెల మాలలూగెనే, పరుగులు తీయాలి నా గిత్తలు వురకలు వేయాలి...' ఇలా ప్రతిపాటా సంగీత ప్రియుల హృదయాంతరాల్లో శాశ్వతంగా నిల్చిపోయింది.

బిఎన్‌రెడ్డి ఏ కథను తీసుకున్నా దానికి దేశీయవాతావరణం అద్దగల

స్రష్ట. జార్జి ఇలియట్ రాసిన సైలాస్ మార్నర్ ఒక సెంటిమెంటల్ సైకలాజికల్ కథ. దాన్ని ఆధారంగా తీసుకుని ఎస్వీరంగారావు ప్రధాన పాత్రధారిగా కృష్ణకుమారి, జగ్గయ్య తదితరులతో 'బంగారు పాప' అనే చిత్రం రూపొందించారు. ఇదే చిత్రాన్ని బెంగాలీ భాషలో దేవకీ బోస్ కూడా తీశారు. 1955లో జాతీయఅవార్డుల పోటీలో సత్యజిత్‌రే తొలి చిత్రం 'పథేర్ పాంచాలి'తో 'బంగారు పాప' పోటీ పడిందంటే దాని స్థాయి తెలుస్తుంది. చివరకు దానికి ద్వితీయ బహుమతి లభించింది. సత్యజిత్ రే భిన్నమైన శైలి అనుసరించినా బిఎన్‌కూడా విలువలకు పట్టం కట్టిన దర్శకుడు. 'బంగారు పాప' ఆర్థికంగా విజయం సాధించలేదు. సోదరుడు బి.నాగిరెడ్డి కె.వి.రెడ్డితో కలసి వాణిజ్య పరంగా విజయాలు సాధిస్తూ దూసుకుపోతున్నాడు. ఈ దశలో బిఎన్ కొంత వరకూ రాజీపడి అనివార్య పరిస్థితుల్లో 'రాజమకుటం'(1960) తీశారు. ఇది కూడా షేక్స్పియర్ హామ్లెట్ నుంచి వచ్చిన కథే. సుమారైన విజయం సాధించింది. కాని బిఎన్ కు దానిపై వుండాల్సిన వాణిజ్య దృష్టి వుంటే వసూళ్ల వర్షం కురిపించేదంటారు రచయిత డి.వి.నరసరాజు.

బిఎన్ స్వయంగా తీసిన 'రంగులరాట్నం'(1965) ఎన్నికల బరిలో అన్నదమ్ముల బంధాలు కూడా మంటకలసి పోతున్నతీరుకు భారత మాత చింతిస్తున్నదని సందేశమిస్తుంది. జాతీయ సమైక్యతా ఇతివృత్తంగా వున్న ఈ చిత్రానికి ఆ ఏడాది జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా అవార్డు దక్కింది. చంద్రమోహన్ పరిచయమైంది కూడా ఆ చిత్రంతోనే. కనరాని దేవుడే కనిపించినాడే, ఇంతేరా ఈ జీవితం తిరిగే రంగుల రాట్నమూ, నడిరేయి ఈ జాములో వంటి పాటలు దానికి మరింత వన్నె తెచ్చాయి.

విజయాధినేతగా తమ్ముడు బి.నాగిరెడ్డి దూసుకుపోతుంటే కళాత్మక విలువలకు కట్టుబడిన బిఎన్ వెనకపడ్డాడు. ఇతర సంస్థలు నిర్మించిన 'భాగ్యరేఖ, పూజాఫలం' (1964) చిత్రాలకు కూడా దర్శకత్వం వహించారు. 'పూజాఫలం', 'మునిపల్లె రాజు కథ' చిత్రంగా రావడం అదే మొదటి సారి చివరి సారి కూడా. 'నిన్నలేని అందమేదో, పగలే వెన్నెల, ఇది మల్లెల వేళైనా...' వంటి పాటలు బిఎన్ తరహా కళాభిరుచిని చాటుతాయి. ప్రేమ జ్వరాలు ముదిరిపోతున్న తరుణంలో తనను అన్నగా చూసిన ఒక అమ్మాయి ప్రేమించిందని భ్రమపడి ఆమె వెళ్లిపోతే నిరాశలో మునిగిపోయిన అబ్బాయి కథ అది. అక్కినేని, సావిత్రి, జమున తదితరులుంటారు. అక్కినేనితో బిఎన్ తీసిన ఒకే ఒక్క చిత్రం అది. చివరి రోజుల్లో బిఎన్ సర్వశక్తులూ కూడదీసుకుని శోభన్ బాబు-వాణిశ్రీలతో 'బంగారు పంజరం' (1969) తీశారు. అదీ విజయం సాధించలేదు. తర్వాత ఆయన నిర్మాతలు లేకపోవడంతో చిత్ర సీమకే దూరమైనారు. తన పంపిణీ సంస్థనూ మూసేశారు. స్టూడియోను కూడా అమ్మేసుకున్నారు. శాసనమండలిలోనూ సభ్యుడుగా వున్నారు. చిత్రసీమలో వచ్చిన మార్పులను హర్షించలేక ఘర్షణనుభవిస్తూ 1977 నవంబరు 8న కన్నుమూశారు. 1974లో పద్మభూషణ్ పొందిన బిఎన్ తర్వాతి ఏడాది తెలుగులో తొలిసారి దాదా ఫాల్కే అవార్డు పొందిన దర్శకుడయ్యాడు.

ఒకే కుటుంబంలో ఇద్దరు దేశంలో అత్యున్నతమైన ఒక అవార్డు పొందడం అరుదైన విషయమే కానీ పృథ్వీరాజ్ కపూర్, రాజ్ కపూర్‌లకు కూడా ఈ అవార్డు వచ్చింది. అలాగే నాగిరెడ్డి విషయంలో అది పూర్తిగా సహజమైన పరిణామం. విజయాధినేతగా తెలుగు ప్రజలకు చిరస్మరణీయమైన మనోహర చిత్రాలందించిన నాగిరెడ్డి-చక్రపాణి ద్వయం గురించి పరిచయం అనవసరం.

1912 డిసెంబరు 2న కడపజిల్లా పొట్టిపాడులో పుట్టిన నాగిరెడ్డి మొదట విదేశాలలో వ్యాపారం చేశారు. తర్వాత తిరిగివచ్చి ఒక ముద్రణాలయం స్థాపించారు. అన్న బిఎన్ వాహినీ పతాకంపై తీసిన చిత్రాలకు నాగిరెడ్డి పబ్లిసిటీ బాధ్యతలు చూసేవారు. అయితే అంతకన్నా భిన్నంగా వాణిజ్య విలువలకూ చోటు వుండాలని, సందేశంతో పాటు సరదాగానూ సాగాలని అనుకున్నాడు. చక్రపాణి సహవాసం ఇందుకు మరింత దోహదం చేసింది. ఈ ద్వయం తొలిసారి షావుకారు తీశారు గాని విజయం సాధించలేదు. దాంతో మరింత





రెచ్చిపోయి కె.వి.రెడ్డి దర్శకత్వంలో 'పాతాళభైరవి' తీసి ఆల్‌టైం రికార్డు సృష్టించారు. ప్రేమకోసమై వలలో పడిన పాపం పసివాడు తోటరాముడుగా ఎన్టీఆర్ నేపాళమాంత్రికుడుగా ఎస్వీఆర్‌లు ఆ చిత్రంతో ఎక్కడికో వెళ్లిపోయారు! అదే వూపులో తర్వాత పెళ్లిచేసి చూడు, అప్పు చేసి పప్పు కూడు, మిస్సమ్మ, మాయాబజార్, గుండమ్మ కథ, జగదేక వీరుని కథ తదితర చిత్రాలు తీశారు. దాదాపు అన్నీ సంగీత భరితమైనవే. ఘన విజయాలు సాధించినవే. విజయావారి చిత్రాల జాబితా చాలా పెద్దది.(40) దీనికి సంచాలకుడు చక్రపాణి కాగా అన్ని జాగ్రత్తగా చూసుకున్న ఆర్థిక దురంధరుడు నాగిరెడ్డి.తమిళం,హిందీ భాషలలోనూ అనేక చిత్రాలు తీసి విజయాలు సాధించారు. 1975లో ప్రాణమిత్రుడు చక్రపాణి మరణం తర్వాత నాగిరెడ్డి చిత్రాలు తీయలేదు. అనేక పురస్కారాలు పొందిన ఆయన1986లో దాదా సాహెబ్ కూడా అందుకున్నారు.

ఎన్టీఆర్ వంటి మహానటుడి భవిష్యత్తుకు పునాదులు వేసిన నాగిరెడ్డి-చక్రపాణి గురించిన ఒక కథ ఈ మధ్యనే పాత్రికేయుడు ఇమంది రామారావు వెల్లడించారు. సీతారామ కళ్యాణం షూటింగులో ట్రిక్ ఫోటోగ్రఫీ చూసేందుకు జనం వేలం వెర్రిగా రావడంతో ఎవరినీ రానివ్వద్దని ఆదేశాలు జారీ చేశారట. ఆ ఆజ్ఞ సుగ్రీవాజ్ఞ గనక నాగిరెడ్డి చక్రపాణిలను కూడా వెనక్కుపంపేశారు. దానికి కోపగించుకోకపోగా అలా నాలుగు రోజులు వెనక్కుతిరిగిపోయి ఆఖరురోజున ఆ క్రమశిక్షణను అభినందిస్తూ లేఖ రాసి పంపాడు నాగిరెడ్డి. ఆ పైన ప్రత్యేకంగా అనుమతి తీసుకుని మరీ షూటింగును చూశారు. ఇక బిఎన్ రెడ్డిది మరో కథ- మల్లీశ్వరి పాటలు విని అందరూ అభినందిస్తున్నారట. బిఎన్ చక్రపాణి అభిప్రాయం ప్రత్యేకంగా అడిగారు. అందరూ బాగుందంటున్నారు కదా అంటే మీ సంగతి చెప్పమని పట్టుబట్టాడట. ఈ పాట ఎద్దుల బండిలో వెళ్లేప్పుడు పాడతారంటున్నారు కాని రికార్డు విన్న వారికి ఆ సంగతి ఎలా తెలుస్తుంది అని చక్రపాణి ప్రశ్నించాడట. వెంటనే బిఎన్ ఆ పాటకు ఎద్దుల మువ్వల సవ్వడి జతచేసి రికార్డు చేయించారు.

ఇలా విలువలకు కట్టుబడినవారు కనకనే ఈ కడపజిల్లా ముద్దుబిడ్డలు చలన చిత్ర సీమ శిఖరాలకు చేరుకోగలిగారు. రాజకీయ ప్రయోజనాల కోసం నంది అవార్డుల వేడుకను వాడుకోవడం ఎలా వున్నా అదే వేదికపై నుంచి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఈ ఉభయుల పేరిట అవార్డులు ఇస్తామని ప్రకటించడం సినీ జీవులకు సంతోష కారణమే. ఈ వూహ నిజమయ్యే రోజు కోసం ఎదురు చూడవలసిందే.

చేతిరేఖలు

యర్నాగుల సుధాకరరావు



"సార్ కొట్టకండి సార్! నేను చెట్టుకింద కూర్చుని చేతిరేఖలు చూసి చెబుతుంటాను. అంతకుమించి నాకు నేరగాళ్లతో ఎలాంటి సంబంధాలు లేవు సార్. కావాలంటే మార్కెట్ రోడ్డులో నాగురించి వాకబు చేయండిసార్. నాచిలక జోస్యం గురించి చాలామందికి ఒకప్పుడు తెలిసేది. ఆమధ్య నా చిలుక చచ్చిపోయింది. దాంతో చిలక జోస్యంకు గుడ్‌బై కొట్టి చేతిరేఖలు చూసిచెబుతున్నాను. దయగలవారు ఐదునుంచి పదివరకు ఇస్తుంటారు. రోజుమొత్తంమీద పదిమంది వరకు వస్తుంటారు" వంటిమీద పడ్డ లాఠీదెబ్బకు విలవిలలాడిపోతూ చెప్పాడు భల్లూ.

"నీ చేతిరేఖలు నీవే చూసుకుని ఎలా ఉన్నాయి. వాటివల్ల ఈరోజు నీకు ఏం జరుగుతుందో చెప్పు చూద్దాం" ఇన్‌స్పెక్టర్ లాఠీతో భల్లూ చేతిని ముందుకు లాగాడు. తప్పదన్నట్లు అరచేతిని చూసుకుని "పెద్ద యమగండంలో ఇరుక్కున్నాను. పైకప్పుమీద యముడు కోపంతో కన్నెర్ర చేశాడు. కానీ పక్కనే వరుణుడు జల్లు కురిపిస్తున్నాడు. అందుకు నామెడమీద కత్తిలాంటి గండం సల్లబడుతుంది. వరుణుడు సల్లగా సూడకపోతే నేను బతికేది లేదు. దయగల పోలీసుబాబు ఈరోజు నా మాటలు నమ్మి పోరాఫో అని వదిలేస్తారని రేఖలు చెబుతున్నాయి"

ఆమాటలకు ఇన్‌స్పెక్టర్ పకపకమని తెరతెరలుగా నవ్వాడు.

"సరే నాచేతి రేఖలు ఎలా ఉన్నాయో చెప్పు"

కుర్చీలో కూర్చునిఉన్న ఇన్‌స్పెక్టర్ కాళ్ల దగ్గర భల్లూ నేలమీద కూర్చుని చేతిరేఖలు కోసం ఇన్‌స్పెక్టర్ చేతిని తిప్పుతూ "అయ్య బాబోయ్ ఇది చెయ్యి కాదు ఇయ్యన్నీ రేఖలు కావు" అని నోరు బార్లా తెరిచాడు.

"అదేంట్రా నాచెయ్యి చెయ్యి కాదా? నాచేతి రేఖలు రేఖలు కావా? మరేంటిరా నాచెయ్యి తెడ్డుముక్కా? నారేఖలు కొంకిరి గీతలా?" ఇన్‌స్పెక్టర్ చేతిని విసురుగా వెనక్కి లాగేసుకున్నాడు.

భల్లూకి పచ్చి వెలక్కాయి గొంతులో పడ్డట్టయ్యింది. తమాయించుకున్నాడు.

"కోపం వద్దు సార్! మహారాజుల చేతిని మించి ఉందిసార్ ధనయోగం సంతానయోగం అంతెందుకు మరేమి అనుకోనంటే మీకు ముచ్చటగా ముగ్గురు రాణులు సార్. మీరు దయగలవారు. మీముందు వెన్న బలాదూర్! గడ్డకట్టిన నెయ్యి మీగుండెలమీద వేస్తే నలబై పాయలుగా కరిగిపోతుంది సార్. మస్తు దయ ఉన్నవారు సార్, అన్నీ మీకు భలే ఎక్కువ సార్. మీమీద అధికారులు ఉండరు సార్. పెత్తనం అంతా మీచేతుల్లోకి జరజరా వస్తాది సార్. నాపలుకుల్లో తేడా ఉంటే దేనికైనా సిద్ధం సార్!"

ఇన్‌స్పెక్టర్ నవ్వాపుకుని సెల్‌లో ఉన్నవాడిని తీసుకుని రమ్మనమని కానిస్టేబుళ్లకు చెప్పాడు. వారు ఒకడ్ని తెచ్చి నిలిపారు. వాడిని చూడగానే భల్లూ కళ్లు పెద్దవిచేశాడు.

"రేయ్ భల్లూ! ఈ రాణా నీకు గుర్తున్నాడా? నాకు చెప్పినట్టే వీడికి నీవు చేతిరేఖలు చూసి చెప్పావు. వాడు అది నమ్మి ఒక ఖూనీతో బాటు పెద్ద దొంగతనానికి పాల్పడ్డాడు. ఎవరిని చంపాడో తెలుసా? రియల్ ఎస్టేట్ ఏజంటును. వాడివద్ద బ్యాగ్ నిండా డబ్బు చూసి కత్తి చూపాడు. వాడు లొంగిరాలేదు. కసావిసా పొడిచి బ్యాగుతో పారిపోయాడు. తీరా ఆఏజంటు తీవ్ర రక్తస్రావంతో చనిపోయాడు. మాకు తెలిసిన వెంటే వీడిని వలవేసి పట్టుకున్నాం. ఎందుకురా ఈనేరాలు చేశావని అడిగితే నీవు చెప్పినందువల్లే చేశానన్నాడు అందుకే నిన్ను తెచ్చి నాలుగు వాయించాను. అదీ అసలు కథ"

భల్లూకి తల తిరిగిపోతున్నట్లయ్యింది. గతం గుర్తు తెచ్చుకున్నాడు. నాలుగురోజుల క్రితం తనుండే చెట్టు వద్దకు రాణా వచ్చాడు. ఏదో పొగొట్టుకున్నవాడిలా ఉన్నాడు. తనకు బేరాలు లేనందున కావాలని పిలిస్తే పక్కనే కూర్చున్నాడు. 'అరే భయ్యా నీచేతిరేఖలు చూడనీయ్' అంటూ చొరవగా చేతిని తీసుకుని 'అరే నిన్నటివరకు దుఃఖంలో ఉన్నావు. ఈరోజు నీకు చీదల్ పీడల్ మొత్తం మటాష్ అయినాయ్. నీకు ఎదురులేదు. నువ్వు పట్టింది బంగారం. ఎందుకలా పాగల్‌గాడి మాదిరి పిచ్చిచూపులు చూస్తావు. డబ్బు నీ తలుపు తట్టింది. జరా తూర్పుకు ఒక క్రోసుడు నడువు. అక్కడ నీకు వద్దంటే డబ్బు. నువ్వు డబ్బు చూశాక ఆడబ్బు నీదవుద్ది. అంత పెద్ద అదృష్టం నీకోసం ఎదురుచూస్తోంది. నామాట అబద్ధమైతే నాముఖానకొట్టి చెప్పు" గుక్క తిప్పుకోకుండా చెప్పాడు. రాణాకు ఆమాటలు ఎంతో నచ్చాయి. వెంటనే పదిరూపాయలనోటు ఇచ్చి అక్కణ్నించి వెళ్లిపోయాడు. గతంలోంచి వచ్చాక భల్లూకి కంపరం పుట్టింది.

"సార్ ఏదో కడుపు జరగక మంచి మాటలు చెబుతాను. చెడ్డచెబితే ఎవరూ ఏమీ ఇవ్వరు. ఇతణ్ణి ఇలా చంపేయమని చెప్పి పంపలేదు. నన్ను దోషిని చేస్తే ఎలా సార్" భల్లూ కళ్లనీళ్లు తిప్పుకున్నాడు.

"అరే చుప్! ఎందుకురా అబద్ధాలు నమ్మేట్టు చెప్పావు. నీవు చెప్పకపోతే నేను నిజంగా అలా క్రోసుడుదూరం నడిచేవాడిని కాను. అక్కడ ఒకడు పెద్దమొత్తం బ్యాగులోకి కుక్కుతూ సర్దుతూ కన్పించాడు. వాడికి డబ్బిచ్చినవాడు కారులో వెళ్లిపోయాడు. అక్కడ బ్యాగ్‌తో ఒక్కడే ఉన్నాడు. నీవు చెప్పినట్టు డబ్బు నాతలుపు తడుతోందని ఆడబ్బు చూశాక అనిపించింది. మరేం ఆలోచించలేదు. సర్రున కత్తి దూశాను. వాడి పీకకు రాపాడించాను. వాడు నన్ను మించిన క్రిమినల్‌లా తిరగబడ్డాడు. వాడిని పొడిచి బ్యాగ్ తీసుకుని పారిపోయాను. అక్కడ దూరం నుంచి చూస్తున్నవారు పోలీసులకు చెప్పారు. ఈపోలీసులు అదేరోడ్డునపడి వస్తున్నారు. పరుగెత్తుతున్న నన్ను పట్టేసుకున్నారు. ఇంతతేలిగ్గా లోగడెప్పుడు నేను పోలీసులకు దొరికిందిలేదు. నీకారణంగా నేను సర్వం కోల్పోయాను. నాకు నీవన్నట్టు డబ్బు కాదురా తలుపు తట్టింది. హత్యానేరం నామెడకు బిగుసుకుంది" కోపంతో అరిచాడు. చావగొట్టేద్దామన్న కసితో చూశాడు.

"భల్లూ నీవు ఏదో చెప్పి ఇంతవరకు జనాలను నమ్మించి పొట్టపోసుకున్నావు. ఇప్పుడు నీమాటల వలన ఈక్రిమినల్ ఒకడిని చంపేశాడు. నీవు చెప్పడం వలన జరిగిందని ఢంకా భజాయిస్తున్నాడు. నీవు ఈ కేసులో నేరగాడిగానే ఉంటావు. కోర్టులో నిన్ను నిలపక తప్పదు" ఇన్‌స్పెక్టర్ జాలిగా చూస్తూ చెప్పాడు.

"సార్ పేదరికంలో బతికేటోడిని. నన్ను కేసులో పెట్టకండి. నా కుటుంబీకులు అనాథలవుతారు" కాళ్లావేళ్లా పడ్డాడు.

"ఆ భల్లూని వదలొద్దు. వాడి కారణంగా నేను ఏమాత్రం ఆలోచించకుండా హత్య చేశాను. లేకుంటే చంపి బ్యాగ్ తీసుకుని పారిపోవాలన్న ఆలోచనే నాకు లేదు. మరోలా బ్యాగ్ చేజిక్కేది" రాణా మరింతగా గుర్రుమన్నాడు. ఇద్దరినీ వేర్వేరు సెల్‌లోకి నెట్టేశారు.

✠

ఇరానీ చికెన్

కావలసినవి

చికెన్ - 1కిలో, టొమాటోలు -పావుకిలో
ఉల్లిపాయలు -పావుకిలో
అల్లంవెల్లుల్లి ముద్ద -20 గ్రాములు, నూనె -200 గ్రాములు
పచ్చిమిరపకాయలు నూరిన ముద్ద - 10 గ్రాములు
గుడ్లు -2, కొత్తిమీర - 1 కట్ట
వెన్న - 60 గ్రాములు, బిర్యానీ ఆకులు - 2
దాల్చిన చెక్కలు - 2

చికెన్‌ను పెద్ద ముక్కలుగా కోసుకుని, కడిగి ఉంచుకోవాలి. బాండీలో నూనె వేడిచేసి, దాల్చిన చెక్క, బిర్యానీ ఆకులు వేసి వేయించాలి. అందులోనే టొమాటో ముక్కలు, అల్లం వెల్లుల్లిముద్ద, ఉల్లిపాయ ముక్కలు, తరిగిన కొత్తిమీర వేసి వేయించాలి. తర్వాత పచ్చిమిర్చి ముద్దను వేసి, దానికి చికెన్ ముక్కలను చేర్చి
45 నిమిషాలు కలుపుతూ వేగనివ్వాలి. సరిపడినంత నీరు చేర్చి మధ్య మధ్యలో కలుపుతూ సన్నని సెగ మీద ఉడకనివ్వాలి. ముక్కలు ఉడికిన తర్వాత గుడ్లు పగులగొట్టి ఒక పాత్రలో వేసి బాగా గిలక్కొట్టి ఉడుకుతున్న కూరలో కలపాలి. గుడ్డు కూడా ఉడికిన తర్వాత దానిమీద వెన్నను వేసి స్టౌమీదనుండి దించి కొత్తిమీర ఆకులు చల్లుకోవాలి.



కొబ్బరి బర్ఫీ

కావలసినవి

కొబ్బరి తురుము - 1గ్లాసు
పంచదార - 1 గ్లాసు
పాలు -1గ్లాసు
వెన్న -1గ్లాసు
వెనిల్లా ఎసెన్సు - కొన్ని చుక్కలు

ఒక గిన్నెలో పాలు, పంచదార, కొబ్బరి తురుము, వెన్న మొత్తం వేసి స్టౌ మీద పెట్టాలి. సన్న సెగమీద అడుగంటకుండా కలుపుతూ ఈ మిశ్రమం అంతా ఒక దగ్గరకు వచ్చే వరకు అంటే కొద్దిగా గట్టిపడే వరకు ఉంచాలి. గట్టిపడ్డ తర్వాత దానిలో ఎసెన్సు వేసి బాగా కలపాలి. తర్వాత స్టౌమీద నుండి తీసి నెయ్యి రాసుకుని ఉంచుకున్న పళ్లెంలో పోసుకుని ఆరిన తర్వాత ముక్కలుగా కోసుకోవాలి.

క్యాబేజీ కట్‌లెట్స్

కావలసినవి

క్యాబేజీ - అర కిలో, బంగాళ దుంపలు - పావు కిలో
కోడిగుడ్డు - 1, పచ్చిమిర్చి -5, కొత్తిమీర - 1 కట్ట,
జీడిపప్పు - 50 గ్రాములు,ఉల్లిపాయలు - 2
నూనె- వేయించటానికి సరిపడా
లవంగాలు - 10 , కారం - కొంచెం, ఉప్పు - తగినంత

క్యాబేజీ, పచ్చిమిర్చి, ఉల్లిపాయలు, కొత్తిమీర సన్నగా తరిగి ఉంచుకోవాలి. బంగాళదుంపలు ఉడికించి మెత్తగా మెదుపుకుని ఉంచుకోవాలి. బాండీలో నూనె వేసి తరిగి ఉంచుకున్న ముక్కలను వేరువేరుగా వేయించి పెట్టుకోవాలి. జీడిపప్పు కూడా చిన్న ముక్కలుగా చేసుకోవాలి. అన్నీ కలిపి కొద్దిగా ఉప్పు, కారం వేసి పెట్టకోవాలి. కోడుగుడ్డు సొన తీసి ఒక గిన్నెలో వేసి బాగా నురగ వచ్చేవరకు చిలక్కొట్టాలి. బంగాళదుంప ముద్దలో వేయించి పెట్టుకున్న ముక్కలను కలిపి చిన్నచిన్న వడల్లా చేసుకుని పక్కన పెట్టుకోవాలి. వాటిని కోడిగుడ్డు సొనలో ముంచి కాగిన నూనెలో వేయించాలి.



కాకరకాయ పొరియల్

కావలసినవి

కాకరకాయలు లేతవి - పావుకిలో
ఉల్లిపాయ - 1 పెద్దది
పచ్చిమిర్చి - 4
ఉప్పు - సరిపడా, పసుపు - చిటికెడు
కారం - సరిపడా, కరివేపాకు - 2 రెమ్మలు
కొత్తిమీర - చిన్న కట్ట, నూనె - 150 గ్రాములు
తాలింపు గింజలు - 2 స్పూన్లు

ముందుగా కాకరకాయలు శుభ్రం చేసుకుని చిన్న ముక్కలుగా కోసుకోవాలి. వాటికి కొంచెం ఉప్పు కలిపి పిసికితే నీరు బయటకు వస్తుంది. ఉల్లిపాయ, పచ్చిమిర్చి కూడా సన్నగా ముక్కలు కోసుకోవాలి. స్టౌమీద కళాయి ఉంచి నూనె వేసి వేగాక తాలింపు గింజలు, కరివేపాకు వేసి వేయించుకోవాలి. అవి వేగాక నీరు వోడ్చిన కాకరకాయ ముక్కలు, ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు, పసుపు, వేసి దోరగా వేయించుకోవాలి. బాగా వేగాక ఉప్పు, కారం వేసి కలిపి స్టౌమీదనుండి దింపితే సరి. చివరిలో కొత్తిమీర తరుగు వేసి కలియబెట్టాలి.

నీడ బొమ్మలు



కాకి, కుందేలు, కంగారు, నత్త... ఇవే కాకుండా ఇంకా ఎన్నో రకాల పక్షులు, జంతువులు, మనుషుల బొమ్మలను మనమూ చేయొచ్చు. అదీ చేతులతో. ఎలాగంటే ముందుగా రాత్రిపూట గదిలో లైటు తీసేయాలి. గోడ పక్కగా కూర్చొని కొవ్వొత్తి వెలుగులో మీ చిట్టి చేతులతో ఈ బొమ్మలలో చూపిన విధంగా చేయండి. మీక్కూడా నీడలతో బొమ్మలు చేయటం వచ్చేస్తుంది. మరి మొదలెడ్తున్నారా నీడ బొమ్మలు చేయటం...



రంగులేద్దాం

పదాలెక్కడ?

పిల్లలూ... ఈ బాక్సులో బోలెడన్ని అక్షరాలున్నాయ్. వాటి కింద కొన్ని పదాలు కనిపిస్తున్నాయి చూడండి... అయితే అవి అడ్డంగా, నిలువుగా, ఎలాగైనా పై బాక్సులో ఉండొచ్చు. మరి అవి ఎక్కడున్నాయో వెతికి సున్నా చుట్టండి.

J	S	J	X	V	X	O	M	S	N
F	K	I	X	M	N	K	F	K	B
C	A	C	L	G	O	U	X	A	I
G	T	M	K	J	G	Y	I	T	C
F	E	N	V	X	A	V	Y	E	Y
S	S	E	J	V	W	B	U	B	C
O	R	E	T	O	O	C	S	O	L
E	L	C	Y	C	I	R	T	A	E
A	S	W	X	B	N	F	Y	R	I
Q	X	B	S	O	T	H	Y	D	Y

SKATES
BICYCLE
SCOOTER

WAGON
TRICYCLE
SKATEBOARD

కనిపెట్టాలోచ్!

బొమ్మ మాత్రం భలేగా ఉంది. కానీ దీంతో ఏంచేయలో తెలియడంలేదు కదూ. ఏం లేదు, చాలా సింపుల్. ఈ బొమ్మలో కొన్ని వస్తువులు, ప్రాణులు, తినుబండారాలు దాగి వున్నాయర్రా... వాటిని మీరు వెతికి పట్టుకోవాలి. అంతే... మరి అవేంటో చెప్పమంటారా.... **బెల్, ఉంగరం, నెక్‌టై, ఆపిల్, బాతు, ముడుచుకున్న గొడుగు, కొవ్వొత్తి, స్పూను, పిల్లి తల, పార, పక్షి**





దారేటబ్బా!

కింద మంచి మంచి గిఫ్టులు కనిపిస్తుంటే అబ్బాయికి అవన్నీ కావాలనిపించింది. తీరా వెళ్లబోతుంటే దారి తెలియక అక్కడే ఆగిపోయాడు. దారి చెప్తే మనకి కూడా ఒక గిఫ్ట్ ఇస్తాడట. మరి చెప్పేద్దామా...

బాలనేస్తాలు

జూ ఫోబియా

భయాలు బోలెడన్ని రకాలు. అందులో జూఫోబియా ఒకటి. ఇది జూ అన్న పదం నుంచి వచ్చింది. అందరూ అన్ని జంతువులను చూసి భయపడరు. ఏవో కొన్నిటిని చూసి మాత్రమే వణికి పోతారు. సాలీళ్లను చూసి భయపడేవారికి ఆర్కోఫోబియా వున్నట్లు.

ఖండాలు

మీరెప్పుడైనా గమనించారా! ఖండాల పేర్లు ఇంగ్లీష్‌లో రాసినప్పుడు వాటి మొదటి అక్షరం ఏదైతే ఉంటుందో చివరి అక్షరం కూడా అదే ఉంటుంది.

మీకు తెలుసా!



కారంత గుండె

నీలి తిమింగలం గుండె సింపుల్‌గా ఒక చిన్నకారు అంత వుంటుంది. దాని నాలుక ఒక ఏనుగంత పొడవు వుంటుంది.

కాపిటల్

ఎం. కోటేశ్వరరావు

నాటి జర్మన్ ప్రభువుల మెప్పు పొందేందుకు తోటి వారిలా కవిత్వం రాసేందుకు. కావ్యాలు అల్లేందుకే కారల్ మార్క్సు పరిమితం అయి ఉంటే ప్రపంచ గతినే మార్చివేసిన శాస్త్రీయ సోషలిజం, కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఎవరు రూపొందించి ఉండేవారు? ఇలాంటి ఊహాజనితమైన అంశాలను పక్కన పెడితే జర్మనీలోని ట్రియర్ పట్టణంలో ఒక యూదు కుటుంబంలో జన్మించిన మార్క్సు చదివింది తత్వ, న్యాయశాస్త్రం. రూపొందించింది దోపిడీ నిర్మూలనాస్త్రం. మార్క్సుకు ముందున్న తత్వవేత్తలంతా సమాజం మారాలని సర్వేజనా సుఖినోభవంతు, వసుధైక కుటుంబాల గురించి చెప్పారు, కలలు కన్నారు. వాటిని సాధించుకొనేందుకు జనానికి అవసరమైన ఆయుధాన్ని అందించటమే మార్క్సు ప్రత్యేకత.

కష్టాల కడలిలోంచే కాపిటల్ సృజన

ఇరవై మూడు సంవత్సరాల వయస్సుకే తత్వశాస్త్రం, న్యాయశాస్త్రాలను అభ్యసించి పిహెచ్‌డి తీసుకున్న ప్రతిభాశాలి. చదువుతున్న సమయంలోనే అభ్యుదయ భావాలకు ఆకర్షితుడైన మార్క్స్ 1841లో రీనిష్ జైటుంగ్ అనే పత్రికలో ప్రభుత్వానికి నచ్చని రాతలు రాసినందుకు ప్రష్యన్ ప్రభుత్వం కన్నెర్ర చేసింది. దాంతో ఆయన పారిస్ వెళ్లి అక్కడ ఫెడరిక్ ఎంగెల్స్‌ను కలుసుకున్నాడు. అక్కడ కూడా తన కార్మికవర్గ అనుకూల రచనా వ్యాసంగాన్ని కొనసాగించినందుకు ఫ్రెంచి ప్రభుత్వం దేశం నుంచి బహిష్కరించింది. అక్కడి నుంచి 1847లో బ్రసెల్స్ చేరుకున్నారు. అక్కడ వారి రాజకీయ కార్యకలాపాల కారణంగా మార్క్స్‌ను అరెస్టు చేసింది ప్రభుత్వం.

లండన్‌లోని ఒక కార్మిక సంఘ నాయకులు అప్పటికే కారల్ మార్క్సు, ఫెడరిక్ ఎంగెల్స్ గురించి విని ఉండటంతో తమకు ఒక కార్యక్రమాన్ని రాసిపెట్టమని 1847లో కోరారు. బ్రస్సెల్స్‌లో ఉన్న ఈ మిత్రద్వయం లండన్ వచ్చారు. వారికోసం రాసినదే 1848లో వెలువరించిన ప్రఖ్యాత కమ్యూనిస్టు ప్రణాళిక. చరిత్ర అంతా వర్గపోరాటాలతోనే నిండి ఉందని కార్మికవర్గం పెట్టుబడిదారీ వర్గం మధ్య జరిగే పోరులో కార్మిక వర్గం విజయం సాధించి నూతన సమాజానికి బాట వేస్తుందని పేర్కొన్నారు. ఆ సమయంలోనే ఐరోపాలోని అనేక దేశాల్లో వెల్లువెత్తిన ఉద్యమాల కారణంగా మార్క్సు తిరిగి జర్మనీ వచ్చి న్యూ రైనిష్ జీటుంగ్ పత్రికను ప్రారంభించారు. అయితే జర్మనీలో తలెత్తిన ప్రజాస్వామిక ఉద్యమం విఫలం కావటంతో దాని మద్దతుదారుగా ఉన్నందుకు జర్మన్ ప్రభుత్వం మార్క్స్‌ను దేశం నుంచి బహిష్కరించింది, తరువాత ఫ్రాన్స్ వెళ్లగా అక్కడి ప్రభుత్వం కూడా అనుమతించకపోవటంతో 1849లో తిరిగి లండన్ వెళ్లిపోయారు. అప్పటి

మార్క్స్ - బహుముఖాలు

రైన్‌లాండ్ రాష్ట్రంలో కాథలిక్‌లు అత్యధికంగా ఉన్న ట్రియర్ పట్టణంలోని ఒక యూదు కుటుంబంలో మార్క్స్ జన్మించాడు. నెపోలియన్ యుద్ధాల సమయంలో రైన్‌లాండ్‌ను ఫ్రాన్స్ తనలో కలిపేసుకుంది. మార్క్స్ పుట్టటానికి మూడు సంవత్సరాల ముందు ప్రష్యన్ సామ్రాజ్యం తిరిగి ఆప్రాంతాన్ని స్వాధీనం చేసుకుంది. ప్రష్యన్ ప్రభువులు ప్రొటెస్టెంట్ మతాన్ని అధికారికమైనదిగా గుర్తించటమే కాదు, యూదులను వేధించే వారు. దాంతో తన లాయర్ ఉద్యోగాన్ని నిలుపుకోవాలంటే మతం మార్చుకోక తప్పదని గ్రహించిన మార్క్స్ తండ్రి క్రైస్తవం లోకి మారాడు. మార్క్స్‌లోని జిజ్ఞాసను గ్రహించిన తండ్రి పలు గ్రంథాలను చదివేందుకు కుమారుడ్ని ప్రోత్సహించాడు. ఈ క్రమంలోనే మార్క్స్ తండ్రి స్నేహితుడైన బరోన్ లుడ్విగ్ వాన్ వెస్ట్‌ఫాలెన్ యువ మార్క్స్‌ను తన కుమార్తె జెన్నీతో కలిసి కవిత్వం, సంగీతసాధన చేయమని ప్రోత్సహించాడు. ఆయన ప్రష్యన్ ప్రభుత్వంలో ఒక ఉన్నతాధికారి. బరోన్-మార్క్స్ ఇద్దరూ నడవటం ప్రారంభిస్తే కాలం తెలిసేది కాదు. షేక్స్పియర్, హెూమర్ రచనలనుంచి అనేక అంశాలను బరోన్ వివరిస్తుంటే మార్క్స్ వాటిని కంఠతా పట్టి తరువాత తన రచనల్లో వాటిని సందర్భోచితంగా వినియోగించేవాడు. ఆ క్రమంలోనే జెన్నీ ప్రేమలో పడిన మార్క్స్ తరువాత తన జీవిత భాగస్వామిగా చేసుకున్నాడు. బరోన్ ప్రభావంతో మార్క్స్ యువకుడిగా తాను ఒక సాహితీవేత్తగా మారాలనుకున్నాడు. బెర్లిన్‌లో న్యాయశాస్త్రం చదువుతూనే కవిత్వం, వచనం, ఒక నాటకం, స్కార్పియన్ అండ్ ఫెలిక్స్ అనే ఒక నవల కూడా రాశాడు. దానికి ప్రేరణ లారెన్స్ స్టెర్న్ అనే రచయిత నవల. అయితే కవితా వ్యాసంగం తనకు సరిపడదని త్వరలోనే గ్రహించాడు. ఆసమయంలో జబ్బుపడటంతో వైద్యులు కొంతకాలం గ్రామీణ ప్రాంతంలో విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సలహా ఇచ్చారు. ఆ సమయంలోనే హెగెల్ రచనలను చదివారు.

నుంచి మరణించే వరకు అక్కడే ఉన్నారు. కాపిటల్ గ్రంథ రచనంతా అక్కడే జరిగింది. లండన్‌లో మార్క్స్ దంపతులు గడిపిన దుర్భరజీవితం ఆయనను మరింతగా రాటు దేల్చింది. పత్రికలకు వ్యాసాలు రాయటం ద్వారా వచ్చిన స్వల్ప మొత్తాలు, ఎంగెల్స్, జెన్నీ మార్క్స్ బంధువులు అందచేసిన సాయంతో జీవితం గడిపారు. ఆ సమయంలో బ్రిటీష్ మ్యూజియం, లైబ్రరీలకు వెళ్లి అక్కడ పలుదేశాలకు సంబంధించిన సమాచారాన్ని అధ్యయనం చేశారు. దానిలో భాగంగానే భారత తొలి స్వాతంత్ర్య ఉద్యమం గురించి, భారత వ్యవస్థ గురించికూడా తన పరిశీలన, అభిప్రాయాలను రాశారు.
ఈక్రమంలోనే లండన్‌లోని కొంతమంది కార్మిక సంఘ కార్యకర్తలు, జర్మన్ ప్రవాసులతో కలిసి ఇంటర్నేషనల్ వర్కింగ్‌మెన్స్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు. దానినే తరువాత తొలి కమ్యూనిస్టు ఇంటర్నేషనల్‌గా పిలిచారు. ఆ తరువాత 1871లో పారిస్ కమ్యూన్ ఉదంతం జరిగింది. దాంతో కారల్ మార్క్స్ పేరు ఐరోపా అంతటా రాజకీయ వర్గాలలో మారుమ్రోగింది. ఆక్రమంలోనే రష్యన్ అనార్కిస్టు బకునిన్ పరిచయమయ్యాడు. తొలి ఇంటర్నేషనల్‌లో చేరి దాని విచ్ఛిన్నానికి పూనుకున్న బకునిన్‌తో పోరుసల్పిన మార్క్స్ చివరకు ఉద్యమం నుంచి బహిష్కరించారు. పారిస్ కమ్యూన్‌కు ముందే 1867లో కాపిటల్ తొలి భాగాన్ని జర్మన్‌లో ప్రచురించారు. తరువాత రెండుదశాబ్దాలకు ఆంగ్లంలో తర్జుమా అయింది. మార్క్స్ చివరి రోజుల్లో అనారోగ్యం ఆయనను పట్టి పీడించింది. ఆయన మరణించటానికి రెండేళ్ల ముందు భార్య జెన్నీ మార్క్స్, ఆయన మరణానికి కొద్ది వారాల ముందు 1883లో ఆయన ఎంతగానో అభిమానించిన కుమార్తె మరణించింది. అయినా కాపిటల్ రెండు,మూడు భాగాలను పూర్తిచేశారు. అది ప్రచురణ కాకముందే 1883లో మరణించారు. ఆ తరువాత ఫెడరిక్ ఎంగెల్స్ మార్క్స్ రాసిన రెండు, మూడు భాగాలను ఎడిట్ చేసి మార్క్స్ పేరుతో ప్రచురించారు.

పెను మార్పుకు బీజం వేసిన పుస్తకం

'తన కాలంలో అత్యంత విద్వేషానికి, అపవాదుకు గురైన వ్యక్తి ' అని ఆయన ప్రాణంలో ప్రాణంగా ఉన్న అత్యంత ప్రియమిత్రుడు లండన్‌లోని హైగేట్స్ శ్మశాన వాటికలో తన స్నేహితుని అంత్యక్రియల సందర్భంగా చెప్పిన మాటలివి. నిజమే తమ దోపిడీకి ఏడునిలువుల లోతున ఘోరీ కట్టేందుకు అవసరమైన సైద్ధాంతిక ఆయుధాన్ని రూపొందించారని కార్మిక, కర్షకులకంటే వారిని దోపిడీ చేసేవారే ముందుగా గుర్తించారు కనుక ఆయనను అంతగా ద్వేషించారు, అపవాదులు వేశారు. ఆయనే అందరికీ కారల్ మార్క్స్‌గా తెలిసిన కారల్ హెన్రిచ్ మార్క్స్. నూటపాతిక సంవత్సరాల క్రితం ఆయన రాసిన కాపిటల్(పెట్టుబడి) అనే గ్రంథం చరిత్ర గతినే మార్చి వేసింది. ఆగ్రంథం మూడు భాగాలుగా 1800 పేజీల్లో ఉంటే దానిని వ్యతిరేకిస్తూ, విశ్లేషణలతో సమర్థిస్తూ రాసిన, రాస్తున్న పేజీల సంఖ్య లక్షల్లో ఉందంటేనే దాని ప్రాధాన్యత అర్థం చేసుకోవచ్చు.ప్రపంచాన్ని మార్చిన మహాగ్రంథాలలో బైబిల్ ఒకటి. దాని కంటే పెనుమార్పు తీసుకువచ్చింది కాపిటల్. బైబిల్ కంటే ఎక్కువ మంది కాపిటల్‌లోని అంశాలను చదివారంటే అతిశయోక్తి కాదు. ఎందుకంటే బైబిల్‌ను క్రైస్తవులు, దానిపై ఆసక్తి ఉన్న ఇతర మతాల వారు కొందరు మాత్రమే చదువుతారు. కాపిటల్ అంశాలకు మతం, ప్రాంతం, రంగు బేధం లేదు, దానిని అభిమానిస్తున్నారా, వ్యతిరేకిస్తున్నారా అన్నదానితో నిమిత్తం లేదు. ఎందుకంటే వ్యతిరేకించే వారు కూడా దాన్ని చదవకుండా విమర్శను రాయలేరు కదా. అలాంటి కాపిటల్ గ్రంథం ప్రపంచంలో మరోమారు చర్చ నీయాంశం అయింది. చర్చలోకి తెచ్చిన వారు కమ్యూనిస్టులు కాదు. దానిని తుదికంటా వ్యతిరేకించే వారే అంటే నమ్ముతారా? ఒక్కొక్క మతానికి ఒక్కో గ్రంథం ప్రామాణికం అనుకుంటే కమ్యూనిస్టులకు కాపిటల్ అటువంటిది కనుక నిరంతరం దాని వెలుగులో సమాజాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తుంటారు గనుక కమ్యూనిస్టులకు నిత్యం దానిలోని అంశాలు పఠనీయాలే. అమెరికాలో మొదలై ప్రపంచం మొత్తం వ్యాపిస్తున్న తీవ్ర ఆర్థిక మాంద్యం సంక్షోభంగా మారకుండా ఉండాలంటే కాపిటల్‌లో మార్క్స్ చెప్పిన విధంగా ఆర్థికరంగంలో చర్యలు తీసుకోవాలని సంక్షోభ సృష్టికర్తలే చెప్పటంతో అసలు కాపిటల్‌లో ఏముందో తెలుసుకోవాలన్న ఆసక్తి ఇప్పుడు ప్రపంచ వ్యాపితంగా యువతలో ప్రారంభమైంది. అనేక దేశాల్లో ఆ పుస్తకం అమ్ముడుపోతున్న తీరే అందుకు నిదర్శనం. వాస్తవానికి మార్క్స్ చెప్పిన సందర్భం వేరు. అధికారం కార్మికవర్గ వశమైన తరువాత బ్యాంకింగ్ వ్యవస్థకు జవసత్వాలు సమకూర్చేందుకు నిధులు అందచేయాలన్నది మార్క్స్ సూచన. అయితే దివాళాతీసిన బ్యాంకులకు దానిని వర్తింప చేయాలని చెబుతున్నవారు మార్క్స్ పేరుతో ఆ తప్పుడు పనిపూర్తి చేసుకోవాలని చూస్తున్నారు.

పలువురి అభిప్రాయాలు

పెట్టుబడిదారీ వ్యవస్థ గురించి కారల్ మార్క్స్ చేసిన విశ్లేషణలు వర్తమాన సమాజానికి కూడా వర్తిస్తాయని ఆస్ట్రేలియాలోని ఫ్లిండర్స్ విశ్వవిద్యాలయ అప్లయిడ్ ఫిలాసఫీ కేంద్ర డైరెక్టర్ ఇయాన్ హంట్ పేర్కొన్నారు. పెట్టుబడిదారుల దోపిడీ స్వభావం ఇప్పటికీ

నిజమైన నేస్తం

కారల్ మార్క్స్, ఆయన గ్రంథం గురించి చెప్పుకోవాల్సి వచ్చినపుడు ప్రియమిత్రుడు ఫెడరిక్ ఎంగెల్స్ గురించి చెప్పకపోతే అది మానవ కళ్యాణానికి తోడ్పడిన వారి మైత్రిని చిన్న చూపు చూడటమే అవుతుంది. జర్మనీలోని ఒక సంపన్న కుటుంబంలో 1820 నవంబరు 28న జన్మించిన ఎంగెల్స్‌ను ఆయన తండ్రి బ్రిటన్ మాంచెస్టర్‌లోని తమ వస్త్ర పరిశ్రమ వ్యవహారాలను చూసుకోవాలని 17 సంవత్సరాల వయస్సులో తండ్రి బలవంతం చేసి మాంచెస్టర్‌కు పంపారు. వృత్తి యాజమాన్య పద్ధతులను, వ్యాపారాన్ని నేర్చుకోవటం అయినా ప్రవృత్తి మాత్రం కవిత్వం, విదేశీ భాషల అధ్యయనం, తత్వశాస్త్ర చర్చలలో పాల్గొనటం, పత్రికలకు వ్యాసాలు రాయటంగా మారింది. పగలు వృత్తి, రాత్రిని ప్రవృత్తికి కేటాయించారు. వామపక్ష మేధావులతో పరిచయాలు ఏర్పరుచుకున్నారు. తండ్రికి ఆగ్రహం కలగకుండా ఉండేందుకు ఫెడరిక్ ఓస్వాల్డ్ పేరుతో రాజకీయ జర్నలిస్టుగా పని చేశారు. పారిశ్రామిక విప్లవం తెచ్చిన వినాశనం, బూర్జువాల హిపోక్రసీ గురించి ప్రధానంగా తొలి రచనలు ఉన్నాయి. రాజకీయ అర్థశాస్త్ర విమర్శ కూడా ఆయన రచనల్లో ఒకటి. అదే ఎంగెల్స్‌లో మార్క్స్‌ను ఆకర్షించింది. దాంతో వారిద్దరూ రాగి, బంగారంలా కలిసిపోయారు. బ్రిటన్‌లోని కార్మికవర్గ స్థితిగతుల గురించి ఎంగెల్స్ 1845లో తన అధ్యయనాన్ని ఒక పుస్తకంగా వెలువరించారు. ఆ తరువాత ఆ మిత్రద్వయంగా ఐరోపా అంతటా దాదాపు కలిసే పర్యటించారు. హోలీ ఫ్యామిలీ, జర్మన్ భావజాలం, కమ్యూనిస్టు మానిఫెస్టోను వారు కలిసే రచించారు. రహస్య కార్మిక, రాజకీయ బృందాలను ఏర్పాటు చేశారు. తరువాత కొంతకాలానికి ఎంగెల్స్ తన వాణిజ్యాన్ని చూసుకొనేందుకు మాంచెస్టర్ వెళ్లగా మార్క్స్ లండన్‌లో స్థిరపడ్డారు. శరీరాలు వేరుగా ఉన్నా ఆలోచనలు ఉమ్మడిగానే సాగాయి. తాను వస్త్రవ్యాపారంలో సంపాదించినదానిలో కొంత మొత్తాన్ని అవసరమైనపుడల్లా మార్క్స్ కుటుంబానికి అందచేశాడు. కాపిటల్ తొలి భాగాన్ని ప్రచురించినపుడు అది మేధావులనబడే వారికి కూడా ఒక పట్టాన అర్థం కాలేదు. చరిత్రను భౌతికవాద దృష్టితో పరిశీలించటం అదే ప్రథమం. దాంతో ఎంగెల్స్ దానిని వివరిస్తూ అనేక పత్రికలలో సమీక్షలు రాశారు. తాను స్వంతంగా రాసిన యాంటీ డ్యూరింగ్, ఊహాజనిత, శాస్త్రీయ సోషలిజం పుస్తకాలు ఆనాటి వామపక్ష మేధావుల్లో మార్క్స్ ప్రతిష్టను మరింత పెంచేందుకు తోడ్పడ్డాయి. మార్క్స్ మరణానంతరం ఆయన అసంపూర్ణంగా వదలిన అంశాలను పూర్తిచేసి కాపిటల్ రెండు,మూడు భాగాలను ప్రచురించారు. అందుకు ఆయనకు పదకొండు సంవత్సరాలు పట్టింది. మూడవభాగం ప్రచురణ అయిన తరువాత 1895లో కాన్సర్‌తో ఆయన మరణించారు. ఆ సమయానికి ఐరోపాలో పార్లమెంటరీ వ్యవస్థ ప్రాచుర్యం పొందినప్పటికీ తాను నమ్మిన వర్గపోరాటంపై చివరి వరకు ఎలాంటి శషభిషలు లేకుండా తన వంతు కృషి చేశారు.

మారలేదన్నారు.ప్రభుత్వం, ప్రైవేటు పెట్టుబడిపై పెట్టుబడిదారులే ఆధిపత్యం కలిగి ఉన్నారని చెప్పారు. ఆయన కాలం నాటి కంటే సామాజిక అసమానతలు మరింత తీవ్రంగా ఉన్నాయన్నారు. మార్క్స్ భవిష్యత్ దర్శనాన్ని వర్ణించారని నాటింగ్‌హామ్ విశ్వవిద్యాలయ గ్లోబల్, సోషల్ స్టడీస్ కేంద్ర సహ పర్యవేక్షకుడు సిమోన్ టోర్మీ అన్నారు. నూటయాభై సంవత్సరాల క్రితం ఆయన వర్ణించినట్లుగా ప్రపంచం ఇప్పటికీ ఉన్నదని ఆయన ఊహించినట్లుగానే ఒకవైపు ప్రపంచంలో పేదలు మరోవైపు ధనవంతులతో పెట్టుబడిదారీ వ్యవస్థ కొనసాగుతున్నదని చెప్పారు. ఎగుమతి ప్రత్యేక కేంద్రాల పేరుతో అన్ని సమాజాలలో పెద్ద ఎత్తున మార్క్స్ చెప్పిన ప్రకారమే దోపిడీ సాగుతున్నదని అన్నారు. ఒక వ్యవస్థీకృత విధానం ప్రకారమే ప్రపంచ వ్యాపితంగా రైతాంగం అంతరించిపోతున్నదని, ఆయన చెప్పిన వర్గపోరాటం కూడా తీవ్రంగా ఉందన్నారు. ఇప్పటికీ కార్మిక సంఘాలను గుర్తించటం లేదని, సెలవురోజులకు వేతనం, ఆరోగ్య సంరక్షణ, ఇతర సౌకర్యాలు లేవని, ప్రతి చోటా కార్మికులు, యజమానులు కనిపిస్తారని వారి మధ్య నిరంతర జరుగుతున్న ఘర్షణ వర్గపోరాటమే అన్నారు.

కారల్‌మార్క్స్ కేవలం వర్గపోరాటం గురించి మాత్రమే చెప్పలేదని వర్తమాన సాంస్కృతిక సిద్ధాంతాలు ఆయన చెప్పిన సామాజిక సిద్ధాంతం ప్రాతిపదికగానే వెలువడుతున్నాయని స్వీడన్ కల్చరల్ స్టడీస్ కేంద్ర డైరెక్టర్ జాన్ ఫార్‌నాస్ అంటారు. సాంస్కృతిక సిద్ధాంతాలను అభివృద్ధి చేసే వారికి మార్క్స్ అభివృద్ధి చేసిన జర్మన్, హెగెల్ ఆలోచనలు ఇప్పటికీ ఉత్తేజం కలిగిస్తూనే ఉంటాయని, వర్తమాన సమాజానికి వర్తిస్తాయని అన్నారు. ఆయన చెప్పిన సిద్ధాంతాలు ఇప్పటికీ వర్తించినప్పటికీ ఆయన పేర్కొన్నట్లు పెట్టుబడిదారీ విధానం స్థానంలో కమ్యూనిజం రాలేదని, జనాన్ని సమీకరించే శక్తి మార్క్సిజానికి తగ్గుతున్నదని, అయితే ఈ పరిస్థితిలో మార్పు వస్తుందని టోర్మీ చెప్పారు. పెట్టుబడిదారులున్నంత కాలం మార్క్స్ చెప్పిన సిద్ధాంతం పని చేస్తుందని ఇయాన్ హంట్ అన్నారు.



మార్క్స్ పుట్టిన ఇల్లు

మార్క్స్ ఏం చెప్పాడోనని...

అమెరికాలోని వాల్‌స్ట్రీట్ స్టాక్ మార్కెట్ కుప్పకూలుతుంటే జనం ఉద్యోగాలు కోల్పోయి మెయిన్‌స్ట్రీట్‌లో దిక్కుతోచకుండా ఉన్నారు. ఏం చేయాలో తోచక పెట్టుబడిదారీ మేధావులు వెర్రిచూపులు చూస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల గురించి మార్క్స్ ఏం చెప్పాడో తెలుసుకుందామని ప్రపంచంలోని అనేక నగరాల్లో జనం పుస్తకాల షాపులకు వెళుతున్నారు.

సోవియట్ యూనియన్ 1989లో కూలిపోయిన తరువాత మార్క్సిస్టు సాహిత్యాన్ని చేతిలో ఉంచుకొనేందుకు కొంత మంది సిగ్గుపడ్డారు. ఢిల్లీకి చెందిన రోహిత్‌శర్మ ఇటీవలే కమ్యూనిస్టు ప్రణాళిక పుస్తకాన్ని కొనుగోలు చేశారు. కమ్యూనిస్టు వ్యవస్థ ఏర్పాటుకు రాజ్యం చేతిలో ద్రవ్యవ్యవస్థ కేంద్రీకృతం కావటం తప్పనిసరని 1848లో మార్క్స్ రాసినట్లు నాకు తెలియదు అన్నాడు. ఇలాంటి వారు ముఖ్యంగా యువతీ యువకులైన విద్యార్థులు ఢిల్లీతో సహా అనేక నగరాల్లో మార్క్సిస్టు సాహిత్యం, కాపిటల్ పుస్తకాలకోసం పుస్తకాల షాపులకు రావటాన్ని విక్రేతలు గమనించారు. పీపుల్స్ పబ్లిషింగ్ హౌస్‌కు చెందిన రామ్‌కుమార్ శర్మ ఈ పరిణామం గురించి మాట్లాడుతూ కాపిటల్ కోసం చాలా మంది అడుగుతున్నారు. అయితే ప్రస్తుతం కాపీలు లేవు. దాంతో మార్క్స్, ఎంగెల్స్, లెనిన్ రాసిన ఇతర పుస్తకాలను భారీగా కొనుగోలు చేస్తున్నారు. ఢిల్లీ, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయాల్లోని పుస్తకాల షాపుల్లో కూడా ఈ పుస్తకాల అమ్మకాలు పెరిగాయి. గతంలో ఈ పుస్తకాలు చాలా నెమ్మదిగా అమ్ముడుపోయేవి అందువలన పెద్దగా నిలవ ఉంచేవాళ్లం కాదు, గత కొద్ది నెలలుగా డిమాండ్ పెరిగిందని పుస్తకాల షాపుల వారు చెప్పారు. అని మార్క్స్ చెప్పిందంతా పూర్తి సత్యమేనయ్యా ఒక్క కమ్యూనిజం తప్ప అన్నాడు. ఇలాంటివారు గత నూటయాభై

సంవత్సరాల్లో తమ బుర్రలను ఖరాబు చేసుకొని ఇతరుల బుర్రలను చెడగొట్టేందుకు తమశక్తి కొద్దీ ప్రయత్నించారు. అయినా ఆయన రచనలపై ఆసక్తిని తగ్గించలేకపోయారు. మార్క్సు చెప్పిన దానిని యథాతథంగా కమ్యూనిస్టులే అంగీకరించటం లేదు. ఒక దేశంలో కమ్యూనిస్టుపార్టీ చెప్పినదానిని మరో కమ్యూనిస్టు అంగీకరించదు. అలాంటిది ప్రపంచం ఎలా అంగీకరిస్తుంది అన్న వాదన మరొకటి. రెండు రెళ్లు నాలుగు అన్నది ఆఫ్రికాలో అయినా ఐరోపాలో అయినా ఒకటే. అలాగే మార్క్సు చెప్పింది దోపిడీ గురించిన ఒక శాస్త్రీయ సూత్రం. అది కూడా రెండురెళ్లు నాలుగు వంటిదే. కమ్యూనిస్టుల మధ్య తేడాలు, విబేధాలన్నవి సోషలిస్టు సమాజాన్ని ఎలా స్థాపించాలన్న వ్యూహం,ఎత్తుగడల పంథాలపై తప్ప మార్క్సిస్టు మూలసూత్రాల మీద కాదు. అందువలన వక్రీకరణలను మనం పట్టించుకోవాల్సిన అవసరం లేదు. అసలు మార్క్సిజాన్ని వ్యతిరేకించే వారే మార్క్సు చెప్పిన దానిని దుర్వినియోగం చేసినందునే కమ్యూనిస్టు దేశాలు కూలిపోయాయని చెప్పటం కూడా ఇలాంటిదే.

ఇది ఒక్క మనదేశంలోని పరిణామమే కాదు. ప్రపంచవ్యాపితంగా ఉంది. మార్క్సు జన్మస్థలం జర్మనీలో కూడా పుస్తకాలకు డిమాండ్ పెరిగింది. మార్క్సు ఆలోచనలు కొన్ని నిజంగా అంత చెడ్డవేమీ కాదని జర్మన్ ఆర్థిక మంత్రి వ్యాఖ్యానించారు.ఫ్రాన్స్ అధ్యక్షుడు నికోలాస్ సర్కోజి, కాంటర్బరీ ఆర్చ్ బిషప్ రోవన్ విలియమ్స్ కూడా మార్క్సు శాస్త్రీయ సోషలిజం గురించి చదువుతున్నారు. దాస్ కాపిటల్‌పై ఏకంగా ఒక సినిమాయే తీస్తానని జర్మన్ ప్రముఖ సినీ దర్శకులు అలెగ్జాండ్ క్లుగే ప్రకటించారు.

స్వామి వివేకానంద సోషలిజంపై తన వైఖరిని ఇలా వెల్లడించారు. 'నేను ఒక సోషలిస్టును. అది ఎలాంటి లోపాలు లేని విధానమని కాదు. అసలు లేని దానికంటే అన్నార్తుడికి కొంతమేరకు ఆకలి తీర్చటం మంచిదే కదా అని భావిస్తున్నందుకు.' భారత్ ఎదుర్కొంటున్న సమస్యలకు సోషలిజం ఒక ఆశారేఖగా ఆయన భావించారు. ఆయన ప్రపంచ చరిత్రను కులాల కోణంలో పరిశీలించారు. బ్రాహ్మలు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రుల మధ్య రాజ్యాధికారాల మార్పిడి జరిగిందని పేర్కొన్నారు. దిగువ తరగతికి చెందిన శూద్రుల ప్రభావం పెరిగిన కారణంగానే ప్రజాస్వామ్యం, భౌతిక సుఖాల పంపిణీ, విద్య అంశాలు ముందుకు వచ్చాయని, మతభావాలకు దెబ్బతగల కుండా సామాజిక మార్పులను తేవచ్చని ఆయన నమ్మారు.

మరో ' దాస్ కాపిటల్ '

మార్క్స్ రచించిన దాస్ కాపిటల్‌కు పోటీగా ఇటీవల మరో మార్క్సు ' దాస్ కాపిటల్ 'ను రచించాడు. జర్మనీలోని ఆర్చిబిషప్ రైన్ హార్డ్ మార్క్సు తాను రాసిన పుస్తకం పేరు చూసి పాఠకులు కమ్యూనిజానికి అనుకూలంగా రాసిందని పొరపాటు పడకూడదని ముందే చెప్పాడు. అయితే బడావాణిజ్యవేత్తలపై తాను చేసిన విమర్శలు కొన్ని మార్క్సిస్టు వాదనలుగా కనిపించవచ్చని కూడా అన్నాడు. మార్కెట్ ఎకానమీ బలహీనులు, పేదల పట్ల దయకలిగినదిగా ఉండాలి తప్ప అనైతికంగా ప్రవర్తించిన వారిని అందలం ఎక్కించేదిగా ఉండకూడదు. ఇదేమీ ఊహాజనితం కాదు మానవుల రక్షణకు ఇది అవసరం అని బిషప్ మార్క్సు చెప్పాడు. మానవత్వం,సౌహార్ధ్రత, న్యాయం లేని పెట్టుబడిదారీ విధానానికి నైతిక విలువలు ఉండవు, భవిష్యత్ కూడా ఉండదంటాడు. సామాజిక న్యాయాన్ని కొత్త కోణం నుంచి చూడకపోతే ప్రపంచం ప్రమాదకరమైన మార్క్సిస్టు సిద్ధాంతాలవైపు తిరిగి పయనిస్తుందని హెచ్చరించాడు. అంటే ఈ అభినవ మార్క్సు ఏం చెప్పదలచుకున్నదీ ఇంకా చెప్పాలా?

కాపిటల్ ఎలాంటిది?

మార్క్స్ 1867 ఫిబ్రవరిలో కాపిటల్ తొలి భాగాన్ని ప్రచురణకర్తలకు ఇచ్చినపుడు పాఠకులు దానిని ఎలా స్వీకరిస్తారన్న సందేహానికి గురయ్యారని ఆయన జీవిత చరిత్రను రాసిన ఫ్రాన్సిస్ హీన్ పేర్కొన్నాడు. అందుకే ఎంగెల్స్‌ను బాల్జాక్ రాసిన 'అన్‌నోన్ మాస్టర్ పీస్' అనే గ్రంథాన్ని చదమన్నాడట మార్క్స్. వాస్తవాన్ని ఉన్నదున్నట్లుగా చిత్రిస్తున్న తన చిత్రం విప్లవాత్మకమైనది అవుతుందనుకున్న రెన్ హొఫర్ పదేళ్ల పాటు ఒక చిత్రాన్ని గీశాడు. అసంఖ్యాకమైన మార్పులు, చేర్పులు చేసి పూర్తి అయింది అనుకున్న తరువాత తోటి చిత్రకారులను వచ్చి చూడమన్నాడు. వారికేమీ అర్థం కాలేదు. ఒక రంగుమీద మరొక రంగును రకరకాలుగా పులమటం, ఏమిటో అంతా గందరగోళంగా ఉందీ బొమ్మ అని పెదవి విరిచారట.తోటి చిత్రకారులు కూడా తనభావాన్ని అర్థం చేసుకోలేకపోయారని రెన్‌హొఫర్ ఒక్కసారిగా భోరుమని ఏడ్చాడట. తరువాత తేరుకొని నా బొమ్మలో ఏమీ కనిపించటం లేదా మీకు అని అడిగాడు. మీరు నాస్నేహితులు నిజం చెప్పండి నేను బొమ్మను చెడగొట్టానా, పదేళ్ల కాలాన్ని వృధా చేశానా, మరొక్కసారి నా భావాన్ని గ్రహించండి అని అడిగాడు. వారు మొహమాట పడి చివరకు ఏమీ అర్థం కావటం లేదు అన్నారు. దాంతో మరోసారి భోరుమని ఏడ్చి పదేళ్ల పాటు పనిచేస్తే ఏమీ లేదా అంటూ వారిని బయటకు పంపి తన చిత్రాలన్నింటినీ దగ్ధం చేసి, ఆత్మహత్య చేసుకున్నాడు. మార్క్స్ జీవిత చరిత్రను రాసిన ఫ్రాన్సిస్ హీన్ ఈ ఉదంతాన్ని పేర్కొంటూ ఆ పుస్తకాన్ని సమీక్షించిన అమెరికన్ రచయిత మార్షల్ బెర్మన్ అన్న మాటలను ఉటంకించారు. ఆ చిత్రకారుడు గీచిన బొమ్మ 20వ శతాబ్దపు వాస్తవాన్ని ప్రతిబింబించింది. ఒక సమయంలో అంతా అల్లకల్లోలంగా, అసంగతంగా కనిపించింది, తరువాత కాలంలో ఎంతో అందమైనదిగా కనిపించవచ్చునని బెర్మన్ పేర్కొన్నారని, మార్క్స్ రచన కాపిటల్ కూడా అలాంటిదే అని ఫ్రాన్సిస్ హీన్ పేర్కొన్నాడు. భావకవితలు, ప్రణయసరాగాలు, ప్రకృతి వర్ణనలే రచనలుగా పరిగణించబడుతున్న కాలంలో అంతకు ముందు అసలు

వినని, కనని, భాష, పాత్రలు, అప్పటికి ప్రచారంలో ఉన్న మత గ్రంథాలలోని సూక్తుల ఉటంకింపులు లేని కాపిటల్ ప్రాధాన్యతను మార్క్స్ బతికున్న రోజుల్లో గుర్తించలేకపోయారు. అయితే ఈ గ్రంథం అసంపూర్ణంగా మిగిలిన ప్రఖ్యాత రచనగా అభివర్ణించిన హీన్ దీనిని గోతిక్ నవల, విక్టోరియా డ్రామ, గ్రీకు విషాదంగానూ స్విఫ్టియన్ సెటైర్‌గానూ చదవుకోవచ్చని చెప్పారు. కారల్ మార్క్స్ అల్లుడు పాల్ లాఫార్గ్ దీని గురించి చెబుతూ బాల్జాక్ కథ ఆయనపై ప్రభావం చూపి ఉండవచ్చు అన్నారు. అంటే బాల్జాక్ మాదిరి కూడా తన రచన కూడా ఎవరికీ అర్థంకానిదవుతుందా, శ్రమ వృధానా అని ఆలోచించి ఉండవచ్చని కొందరి భావన. మార్క్సు కూడా మానవ మాత్రుడే కదా ! అయి ఉండవచ్చు. దానికోసం ఆయన పడిన అష్టకష్టాలను అవలోకనం చేసుకుంటే మనకే బాప్‌రే అనిపిస్తుంది. మనం అయితే అలాంటి ప్రతికూల పరిస్థితులు, నూతన ప్రయోగానికి పూనుకుంటామా అనిపిస్తుంది. లండన్‌లో ఉన్న మార్క్సు తొలి భాగాన్ని జర్మనీలోని హాంబర్గ్‌నగరంలో ఉన్న ప్రచురణకర్తకు ఇచ్చిన తరువాత దానిలో మార్పులు చేయాల్సి ఉందని అందువలన కంపోజింగ్ ఆపండంటూ దాదాపు ఆరునెలల సమయాన్ని మార్క్సు తీసుకున్నారు. అయితే పన్నెండేళ్ల తరువాత కూడా తన రచనలో మార్పులు చేయాల్సి ఉందని మార్క్సు పేర్కొన్నారు.

మార్షల్ బెర్మన్ కాపిటల్ గురించి ఇలా పేర్కొన్నారు. 'కాపిటల్‌ను ఇప్పుడు చదువుతుంటే కొంతమందికి వివరణ, కొనసాగింపు లోపాలూ కనిపించవచ్చు. టాల్‌స్టాయ్, బితోవెన్,గోయా రచనల్లో ఎంతో కొంత కొత్తదనం ఉంటుందని అనుకోవచ్చు. కానీ కాపిటల్‌లోని అంశం ఇప్పటికీ మన జీవితాలను నిర్దేశిస్తున్నది. లోపాల గురించి చెప్పేవారు ఒక్కటి గుర్తించాలి. మార్క్సు జీవిత కాలంలో తొలిభాగమే వచ్చింది.ఆయన రాసిన చిత్తుప్రతులు, నోట్స్‌లను తీసుకొని ఆయన మరణానంతరం మిగతా రెండుభాగాలను ఇతరులు ప్రచురించారు.'

కథ

నేను మనిషినైతేనా ...



రోజులు అక్కడే ఆగవు కదా! అతనితో పాటే కొద్దిరోజులకే మా అమ్మ అదృశ్యమైంది. పోతూపోతూ అతని కుటుంబానికి సాయపడమని చెప్పి మరీ వెళ్లింది. ఆ అవకాశం కోసం చూస్తూ ఉన్నా. అంతా అనుకున్నట్లే జరగదు కదా! అతని పిల్లలు నన్ను అమ్మేశారు. ఎవరో బుర్రమీసాలాయన నన్ను, నాతో పాటు ఆ చేనులోనే పుట్టిన మరికొందరిని కొన్నాడు. గోతాల్లో బిగించి కట్టాడు. మా బరువు చూసేటప్పుడు ఎంత మోసం చేశాడని. మనిషిని కాకపోయినా, కనీసం నోరున్నా అరచి గందరగోళం చేసి ఉండేవారమని మేము అనుకున్నాం. ఇలా అతని కుటుంబానికి నేను ఉపయోగపడ్డానో లేదో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది. ఇక నా ప్రయాణం శరవేగంగా సాగింది. ఆ బుర్రమీసాలాయన నన్నేదో మిల్లులో పడేశాడు. అక్కడ పెద్దపెద్ద యంత్రాలు నాపై పడ్డాయి.

పెన్నార్

నీళ్లు ఎసరుకు వచ్చాయి. సెగలు పొగలు కక్కుతూ బాన అంచులకు తాకుతూ ఎగిసి పడుతున్న నీటిబుడగలతోపాటే నేను కూడా ఎగిసెగిసి పడుతున్నాను. ఒక్కోసారి కిందకు, పాతాళలోకాన్ని తాకినట్టు ఉంటుంది. అంతలోనే పైకి ఎక్కడికో అందనంత దూరానికి ఎగిరిపోయినట్టుంది. నీటి బుడగతోపాటు ఎంత పైకెగిరినా, ఎంత కిందకు దూసుకెళ్ళినా నా పయనం అంతా ఆ బానలోనే. అదే నాకు ఓ పెద్ద ప్రపంచం మరి! అలా పైకి, కిందకు ఎగురుతూ ఉన్నప్పుడే నాకు తెలియకుండానే నాలో ఎన్నో మార్పులు చోటుచేసుకుంటాయి. సుతి మెత్తగా తయారవుతాను. మీ చేతి వేళ్లతో పట్టుకుని నలిపితే నుగ్గు, నుగ్గు అయిపోయేలా, అందుకే గదా మీరంటారు అన్నం ఉడికిందో లేదో చూడాలంటే మొత్తం చూడాల్సిన అవసరం లేదని! మా అమ్మ నేను ప్రాణం పోసుకున్న తొలి క్షణం నుండి చెబుతూనే ఉండేది ధాన్యపుగింజగా పుట్టిన తరువాత బియ్యంగా మారి ఏదో ఒక జీవికి ఆహారంగా మారడమో, పుడమి తల్లి కడుపులో చేరి మరిన్ని ధాన్యపు గింజలకు జన్మనివ్వడమో చేయకపోతే ఆ పుట్టుకే వ్యర్థమని! ఇదిగో ఇప్పుడు నా జన్మ ఇలా చరితార్థమయ్యే క్షణాలు వచ్చాయి. ఇప్పుడు, ఈ ఘడియల్లో ఒక్కసారి నా జీవిత పయనాన్ని అవలోకిస్తే ... బియ్యపు గింజకూ జీవితమా! అందులోనూ గుర్తుచేసుకోదగ్గ సంఘటనలా అంటారా ... మీకేమి తెలుస్తుంది నాలో రగిలే అగ్నిపర్వతం! బియ్యపుగింజగా పుట్టాను కాబట్టి సరిపోయింది ... నేను గనుక మనిషిగా పుట్టి ఉంటేనా...!

అవి నేను ఊపిరి పోసుకున్న తొలి రోజులు. లేత ఆకుపచ్చ రంగులో మా అమ్మ విశాలమైన చేతుల్లో ఒరిగిపోయి, ఆమె తన వేళ్ల నుండి అందించే అమృతధారలను ఒక్కొక్క బొట్టు ఆబగా అందుకుంటున్న తొలి క్షణాలు. రాత్రికి రాత్రి నేను ఎలా తనలో ఒదిగిపోయి ప్రత్యక్షమయ్యానో ఆమెకూ అప్పటికి ఆశ్చర్యమే! తొలి సూర్యుడి కిరణాలు పైనపడేసరికల్లా నేను ప్రత్యక్షం. నా రాకతో ఆమె పులకించిపోయింది. వేకువ గాలులకు సుతారంగా తలను ఊపుతూ ఆమె తన ఆనందాన్ని నాతో పంచుకుంది. ఊసులు చెప్పడం ప్రారంభించింది. ఆమె మాటలు పూర్తిగా వినకముందే నన్ను ఎవ్వరో తాకుతున్నట్లు అనిపించింది. భయంతో వణికిపోయాను. నాలో నేను ముడుచుకుపోవడం ప్రారంభించాను. అయితే, మా అమ్మ మాత్రం ఇదేమి పట్టించుకోకుండా ఏదో చెబుతూనే ఉంది. నేను వింటే కదా, అలా నన్ను తాకిన వైపు చూశా! అమ్మో ఎంత పెద్ద చేతులో! బలంగా, మొరటుగా. నాకైతే పై ప్రాణాలు పైనే పోతున్నట్లు అనిపించింది. అప్పుడే ఈ లోకాన్ని చూస్తున్న నాకు అవే అంతిమ క్షణాలేమో అనిపించింది. ఇప్పుడైతే ఇన్ని మాటలు చెబుతున్నాగాని, ఆ రోజు ఇంత ఆలోచనా శక్తి ఎక్కడిది? ఇప్పుడైతే లోకం చూశా, నేను పుట్టిన ఆ మారుమూల పల్లె నుండి ఎక్కడో ఉన్న ఈ బస్తీకి చేరుకుని ఇప్పుడిలా ఈ బానలో ఉడుకుతున్నా గాని, ఆ రోజు నేనింత ప్రయాణం చేస్తానని ఎవరైనా చెప్పినా నేను నమ్మేదానిని కానేమో! అన్నట్లు నన్ను తాకిన చేతుల గురించి చెబుతున్నా గదూ, అవి మెరటుగా కనపడ్డా నన్ను మాత్రం ఎంత సున్నితంగా తాకాయని, అంత ప్రేమతో కూడిన స్పర్శ ఆ చేతుల నుండి నేనసలు ఊహించలేదంటే నమ్మగలరా? అప్పుడే అమ్మ చెబుతున్న మాటలు కూడా నా చెవిన పడ్డాయి. "భయం వద్దు. అతను మన ప్రాణదాత. భూమి మీద మనుష్యులకు అన్నదాత. మన ఆలనా, పాలనా ఆయనే చూస్తాడు. భయం ఎందుకు! కళ్లు తెరువు. నేనున్నాకదా" అన్న అమ్మ మాటలతో నా భయం కొంత తీరింది. అయినా కొత్త కదా. బెరుకు, బెరుకుగా అలా కళ్లు తెరిచా. నేను కళ్లు తెరవగానే అతను ఫకాలున నవ్వేశాడు. ఆనందంగా సంతోషంగా

తలూపాడు. పెద్ద, పెద్ద అడుగులు వేస్తూ అలా ముందుకెళ్లిపోయాడు. అలా ప్రారంభమైంది మా మొదటి పరిచయం. అతనికి నా మీద ఎంత శ్రద్ధో. నా కోసం ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నాడో, నేను పూర్తి రూపం దాల్చకముందే ఏ పక్షో ఎగరేసుకుపోతుందని రోజుల తరబడి నాకు కాపలా కాశాడు. వాన వస్తే, గాలివీస్తే ఎంతలా కంపించిపోయాడో, నన్ను కాపాడుకోవడానికి ఎంతగా తపించాడో. జీవిత సర్వస్వం నేనే అనుకున్నాడు. తన ప్రాణతంత్రుల నుండి నాలో జీవం నింపాడు. మా ఇద్దరి అనుబంధం మరింతగా బలపడిన సంఘటన మరొకటి ఉంది.

ఆ రోజు ఉదయం నుండి కుండపోతగా వర్షం కురుస్తోంది. ఎప్పుడూ చాలీచాలని నీరందించే మా ఊరి చెరువు కట్టలు తెంచుకుంటోంది. మా అమ్మలో కూడా అంత భయం నేను ఎప్పుడూ చూడలా. వర్షపునీటిలో నేను తడవకుండా ఉండటానికి నన్ను తనలో దాచుకోవడానికి ఆమె చేస్తున్న ప్రయత్నాలు నాకు అర్థమవుతున్నాయి. భయంకరంగా పారుతున్న నీటి ఉధృతికి ఆమె పట్టు కోల్పోతుంటే నన్ను ఎలా కాపాడుకుంటుంది? దానికి తోడు గాలి. ఇక అంతే అనుకున్నా. అప్పుడు అతనొచ్చాడు. పరుగు,పరుగున వచ్చాడు. అంత వర్షంలోనూ అతని వంటినిండా చమట ధారలు కడుతోంది. అతనితోపాటు అతనిద్దరు పిల్లలు కూడా వచ్చారు. నా దగ్గరకొచ్చాడు. సూటిగా నా వైపు చూశాడు. నా కళ్లలో నీళ్ళు ధారలు కట్టాయి. అతని కళ్లలో కూడా నీళ్లే. నాకు మాట రాదు కాని, వచ్చి ఉంటే నన్ను, మా అమ్మను ఎలాగైనా కాపాడమని భోరున ఏడ్చి ఉండేదాన్ని. అప్పుడు వీచిన గాలికి నాకు తెలియకుండానే అతని కాళ్లమీదకు ఒరిగాను. పాదాలను తాకాను. కింద పడిన నన్ను అతను అప్యాయంగా తాకాడు. మొదటిరోజు అతను నన్ను తాకిన స్పర్శ నాకు ఆ క్షణంలో గుర్తుకొచ్చింది. ఆ మరుక్షణంలోనే అతను ఆవేశంగా ముందుకు కదిలాడు. తన ఇద్దరు పిల్లలతో కలిసి నీటిని పక్కకు మళ్లించడం ప్రారంభించాడు. ఆ రాత్రంతా అలాగే గడిచిపోయింది. మరుసటిరోజు తెల్లవారే సరికి వాన ఉధృతి తగ్గింది. నీటి ప్రవాహం తగ్గింది. నిన్నటి రోజంతా గడగడలాడిపోయిన మేం కాస్త ఊపిరి పీల్చుకున్నాం. కొంచెం, కొంచెంగా తలలెత్తడం ప్రారంభించాం. అలా చిన్నగా నిలబడి ఒక్కసారి పక్కకు చూస్తే ఏముంది? రాత్రంతా వర్షంలో తడుస్తూ నీటిని పక్కకు మళ్లించిన అతను అక్కడే ఆ కాలువ గట్టునే పడిపోయి ఉన్నాడు. అతని పిల్లలు భోరుభోరున విలపిస్తున్నారు. నా జీవితంలో అంతపెద్ద విషాదం చూడటం అదే మొదటిసారి. మా అమ్మ తన సత్తువ అంతా కోల్పోయినట్లు ఒక్కసారిగా నేలకొరిగింది. అలా ఒరిగిపోయిన అమ్మ మీదనుండే ఏం జరుగుతోందో నేను చూస్తున్నా. ఎవరెవరో అతని దగ్గరికి వస్తున్నారు. ఏదేదో చెబుతున్నారు. తెల్లబట్టలేసుకుని ఒకాయన వచ్చాడు. లక్ష రూపాయలిస్తానని చెప్పడం విన్నా. నా జీవిత కాలంలో ఆయన్ను మళ్లీ చూడలే. నాకు గుర్తున్నంతవరకూ ఆ డబ్బులూ అందలేదు. అంత వర్షంలో ఎవరైనా తడుస్తారా, పిచ్చి పట్టినోళ్లో, తిన్నది అరగని వాళ్లో తప్ప... వళ్లు పొగరెక్కి తడిశాడు. దానికి డబ్బులెందుకియ్యాలి అని అన్నారని విన్నా. ఆ మాటలు విన్నప్పుడు నాకైతే వళ్లు మండిపోయింది. అప్పుడనుకున్నా .... నేనే మనిషినైతే .... అని!

రోజులు అక్కడే ఆగవు కదా! అతనితో పాటే కొద్దిరోజులకే మా అమ్మ అదృశ్యమైంది. పోతూపోతూ అతని కుటుంబానికి సాయపడమని చెప్పి మరీ వెళ్లింది. ఆ అవకాశం కోసం చూస్తూ ఉన్నా, అంతా అనుకున్నట్లే జరగదు కదా! అతని పిల్లలు నన్ను అమ్మేశారు. ఎవరో బుర్రమీసాలాయన నన్ను, నాతో పాటు ఆ చేలోనే పుట్టిన చాలా మందిని కొన్నాడు. గోతాల్లో బిగించి కట్టాడు. మా బరువు చూసేటప్పుడు ఎంత మోసం చేశాడని. మనిషిని కాకపోయినా, కనీసం నోరున్నా అరచి గందరగోళం చేసి ఉండేవారమని మేము అనుకున్నాం. ఇలా అతని కుటుంబానికి నేను ఉపయోగపడ్డానో లేదో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది. ఇక నా ప్రయాణం శరవేగంగా సాగింది. ఆ బుర్రమీసాలాయన నన్నేదో మిల్లులో పడేశాడు. అక్కడ పెద్దపెద్ద యంత్రాలు నాపై పడ్డాయి. నాపైనున్న అందమైన గోధుమ రంగు పొరను తొలగించాయి. పదే పదే సానపట్టి తెల్లగా నున్నగా తీర్చిదిద్దాయి. "బాగా పాలిష్ పట్టావు" అని ఆ బుర్రమీసాలాయన అనడం వినిపించింది. అక్కడ నుండి ఎక్కడెక్కడ తిరిగానో గుర్తు లేదు. కాని, ఇదిగో ఈ ఇంటికి చేరా! ఇది ఎవరిదో బాగా ఉన్నవారిల్లు. అంతగా పాలిష్ పెట్టిన నన్ను కొనాలంటే ఆ మాత్రం ఉన్న వాళ్లే కావాల్లే!

ఈ రోజు వీళ్లింట్లో ఏదో ఫంక్షన్ జరుగుతోంది. చాలా మంది జనం వస్తారట. అందుకే, పెద్ద బానపెట్టి మరీ వండుతున్నారు. మరిన్ని ధాన్యం గింజలకు జన్మనియ్యకపోయినా, ఎవరో ఒకరికి ఆహారంగా మారుతున్నానన్న తృప్తి నాలో ఉంది. అందుకే ఈ క్షణాల్లో నా ప్రాణదాతను తలుచుకున్నా. అదుగో నేను ఉడకడం అయిపోయినట్లుంది. పొయ్యి మీదనుండి పక్కకు తప్పించారు. వేరెవ్వరో నన్ను బేసిన్‌లోకి తోడారు. కాసేపట్లోనే అందమైన ప్లేటులో నేనున్నా. ఏం జరుగుతుందో అనుకుంటూ కళ్లు మూసుకున్నాను. ఏవో సుతిమెత్తని వేళ్లు నన్ను తాకాయి. అదేమిటిది? ఏం జరుగుతోంది? నన్ను తాకినట్టే తాకి పక్కకు జరిపేశాయి. నేను అలాగే ఆ ప్లేట్లో మిగిలిపోయాను. అంతలోనే వేరెవ్వరో నన్ను ఓ బక్కెట్లోకి లాగిపడేశారు. అంతే వేగంగా బయట వున్న చెత్తకుప్ప మీదకు చేరాను. అక్కడ పడీపడగానే రెండు కుక్కలు నావైపు దూసుకొచ్చాయి. వాటితో పాటే చింపిరి జుట్టు, చిరిగిన చెడ్డీలతో ఉన్న మరో నలుగురు పిల్లలు కూడా! కుక్కలతోపాటు, వాళ్లు కుస్తీ పడ్డారు.పైన పడ్డారు, కింద పడ్డారు. ఒకరినొకరు తోసుకుంటూ ఉన్నారు. నేనంతా చూస్తూనే ఉన్నారు. వాళ్లయితే నన్నుందుకోలేదు కాని, నేను మాత్రం చెత్తతో పాటు ఒక ట్రాక్టర్‌లోకి చేరుకున్నా. ఆ ట్రాక్టర్‌తో పాటే నా ప్రయాణం మళ్ళీ ప్రారంభమైంది. ఈ సారి ఎక్కడదాకో... ఇప్పటికే నాలో శక్తి కాస్తా అయిపోవస్తోంది. కళ్లు మూతలు పడుతున్నాయి...



మతమారణహోమంపై మహా భాష్యం

భీష్మ సహానీ రాసిన ఈ నవల గుండెను బరువెక్కించే వాస్తవ గాథ. భిన్న మతాలతో కూడిన ఈ దేశంలో మతతత్వ శక్తుల వినాశకర పాత్ర, వారిని ఉపయోగించుకున్న బ్రిటిష్ వారి విష వ్యూహాలూ, కాంగ్రెస్ నేతల అవకాశవాద వూగిసలాటలు, కమ్యూనిస్టుల ఎదురీత వీటన్నిటితో పాటు గ్రామీణ వాతావరణం, సామాన్య ప్రజల సంఘర్షణలు వగైరాలను అత్యద్భుతంగా చిత్రించారు. అన్నదమ్ముల్లా ఆత్మీయంగా మెలిగిన వారే అకారణంగా గొంతులు కోసుకున్న అమానుషత్వం గురించి తెలుస్తుంది.పంజాబ్‌లో మిగిలిన చోట్లకన్నా మతమారణకాండ చాలా తీవ్రస్థాయిలో సాగింది. ముస్లింలు దాదాపు తుడిచిపెట్టబడ్డారు. ఇప్పుడు అక్కడ హిందూ ముస్లిం ఘర్షణలు జరక్కపోవడానికి కారణం అదే!

తెర

గత చాలా కాలంగా దేశంలో మత కలహాలు, టెర్రరిస్టు పేలుళ్లు జరిగినప్పుడల్లా అందుకు ముస్లింలే బాధ్యులన్న రీతిలో సంఘ పరివార్ ప్రచారం చేస్తున్నది. పాలకుల విధానాల వల్ల, అంతర్జాతీయ సామ్రాజ్యవాద శక్తుల కుట్రల వల్ల దారి తప్పిన అనేక మంది ముస్లిం యువకులు టెర్రరిజం వైపు ఆకర్షితులవుతున్న మాట నిజమే కాని అన్ని ఘటనలకు వారే బాధ్యులన్నట్టు చిత్రించడం సత్యదూరమైన విషయం. వాస్తవంలో ఆరెస్సెస్ పరివార్‌లోని అనేక మతోన్మాద సంస్థలకూ ఈ ఘటనలతో సంబంధం వున్నట్టు పలు సందర్భాల్లో వెల్లడైంది. ఇప్పుడు మహారాష్ట్రలోని మాలెగావ్‌లో సాధ్వి ప్రజ్ఞాసింగ్‌తో సహా పలువురు పరివారీయులు పట్టుబడ్డారు కూడా. అయితే ముస్లింలపై చీటికి మాటికి దండెత్తే సంఘ పరివార్ తమ వాళ్లను అరెస్టు చేయడం మహాపరాధమైనట్టు గగ్గోలు పెడుతున్నది. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో మరోసారి పాగా వేయాలని పొంచి వున్న బిజెపికి ఇతర పరివార్ సంస్థలకు మత కలహాల మంటలు రాజేయడం ప్రధాన కార్యక్రమమై పోయింది. దీని దుష్ఫలితాలు ఇప్పటికే ఒరిస్సా, కర్ణాటక, వగైరా చోట్ల మరోసారి కనిపిస్తున్నాయి. పరివార్ గత చరిత్ర, ప్రస్తుత పోకడలు తెలిస్తే ఇది ఏ మాత్రం ఆశ్చర్యకరం కాదని అర్థమవడమే కాదు, దాన్ని ఎదుర్కోవడానికి చాలా అప్రమత్తత అవసరమన్న మెళకువ కూడా పెరుగుతుంది.

అలాంటి అవగాహన కలిగించే అద్భుతమైన పుస్తకం భీష్మ సహానీ నవల 'తమస్'. తమస్ అంటే చీకటి. దూరదర్శన్‌లో ధారావాహికంగా వచ్చి సంచలనం కలిగించిన తమస్ కథ మతతత్వ రాజకీయాలపై ప్రత్యక్ష వ్యాఖ్యానమే. ఇప్పుడు రోజూ మీడియాలో కనిపించే అనేక ఘటనలు, కథనాల నేపథ్యం తెలుసుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుంది. గోద్రా సాకుతో గుజరాత్‌లోనూ, రామజన్మభూమి సాకుతో అయోధ్యలోనూ ఇంకా అనేక చోట్ల అనేక పేర్లతో నడిచిన నడుస్తున్న సంఘపరివార్ మతమారణకాండ వేళ్లు ఎంత లోతుగా వున్నాయో బోధపడుతుంది. భీష్మ సహానీ హిందీ నవలకు డా.యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ ఎప్పుడో అనువాదం చేశారు. టీవీలో అది



సంచలనం కలిగిస్తున్న కాలంలోనే ఈ అనువాదం కూడా వెలువడింది. ఇన్నేళ్ల తర్వాత ఇప్పుడు మరోసారి సరిగ్గా అలాంటి పోరాటం అవసరమైన తరుణంలోనే విశాలాంధ్ర వారు ఆ అనువాద నవలను ప్రచురించారు.

హిందూ ముస్లింలతో పాటు ప్రధానంగా సిక్కులకు కూడా కేంద్రమైన పంజాబ్ భూమికగా జరిగే కథ తమస్. స్వాతంత్ర్యం రాబోతున్న తరుణంలో వివిధ రాజకీయ శక్తుల తీరుతెన్నులను ఈ కథ కళ్లకు కడుతుంది. మత ఘర్షణలను భావోద్వేగ భరితంగా వర్ణించడమే కాక వాటి వెనక వున్న రాజకార్థిక పునాదులను విశ్లేషిస్తుంది. ఆ విధంగా ఇది నవలే కాదు, చరిత్రకు శక్తివంతమైన భాష్యం.

చచ్చిన పందుల తోళ్లూడదీసే నత్తూ, మురాద్ అలీ పురమాయింపుపై ఒక పందిని చంపడానికి పడే పాట్లతో కథ మొదలవుతుంది. బాగా బలిసిన ఆ పంది నత్తూ ఎంతగా పొడిచినా చావదు సరికదా పైనబడి నానా బీభత్సం చేస్తుంది. ఐతే మురాద్ అలీపై తన జీవనోపాధి ఆధారపడి వుండడం చేత, ఇందుకు గాను అయిదు రూపాయలు పుచ్చుకున్నందుచేత నత్తూ ఆ దుర్భరమైన పని చేయకతప్పలేదు. అక్కడి నుంచి కథ కాంగ్రెస్ కార్యకర్తల దగ్గరకు వెళ్తుంది. ప్రభాత ప్రదర్శన ప్రహసనం కోసం చేరిన ముగ్గురు కాంగ్రెస్ కార్యకర్తలు పరస్పరం కీచులాడుకోవడం, తర్వాత కాల్వల పరిశుభ్ర కార్యక్రమానికి తరలి వెళ్లడం, ఈలోగా వారి అంతర్గత వైరుధ్యాలు బహిర్గతమై కీచులాడుకోవడం వర్ణిస్తాడు. తర్వాత కాంగ్రెస్ వారి పట్ల ముస్లింల అవిశ్వాసం వెల్లడించే ఘట్టాలుంటాయి.

ఈ లోగా కథ నగర డిప్యూటీ కమీషనర్ రిచర్డ్ అతని భార్య లిజాలపైకి మరలుతుంది. బ్రిటిష్ అధికారి రిచర్డ్ చరిత్ర పట్ల కళల పట్ల బోలెడు ఆసక్తి చూపుతుంటాడు. వంటరిగా బ్రిటన్‌లో వుండలేక తనకు తోడుగా వచ్చిన లిజాకు అతను భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని చెబుతాడు. అయితే ఈ దేశ

ప్రజలకు ఏమీ తెలియదని కూడా తీసిపారేస్తూ మాట్లాడతాడు. ఆపైన హిందూ ముస్లిం ఘర్షణలను గురించి చెబుతాడు. వాటిని నీవెందుకు నివారించవు అని లిజా అడిగితే మనం వాటిలో తలదూర్చకూడదంటాడు. భర్త కావాలనే విభజించి పాలించే విధానం అమలు చేస్తున్నాడని లిజా విమర్శిస్తుంది. 'రిచర్డ్ తెలివిగా మాట్లాడకు. నాకు అంతా తెలుసు. దేశం పేరుతో వాళ్లు నీతో పోరాడుతున్నారు. మతం పేరుతో నువ్వు వాళ్లలో వాళ్లు కొట్టుకునేట్టు చేస్తున్నావు. అంతే కదూ?" అని సూటిగా ప్రశ్నిస్తుంది. "పాలకులు ప్రజల్లోని ఏకాభిప్రాయాలు పట్టించుకోరు. ప్రజలలోని భేదాభిప్రాయాలను తెలుసుకోవడంలో పాలకులకు మజా వుంటుంది డార్లింగ్" అంటాడతను. ఇది ఈ నవలలోని మూడో కోణం.

నత్తూ చంపిన పంది గ్రామంలో మసీదు దగ్గర పడి వుంటుంది. దాన్ని ఎవరు పడేశారో తెలియదు.కాని దానిపై అంతులేని ఉద్రిక్తత అలుముకుంటుంది. కాంగ్రెస్ వారు అక్కడ నుంచి జారుకుంటారు. ఇంతలోనే ఎవరో ఆవును తరుముకుంటూ వస్తారు. ఆ విధంగా పట్టణంలో ఉద్రిక్తత అలుముకుంటుంది.

వారానికి ఒక రోజు జరిగే సత్సంగ్ కార్యక్రమంలో వానప్రస్థ్‌జీ ముస్లింలపై దాడుల అవసరాన్ని చెబుతాడు. అందుకు మార్గాలు కూడా చెబుతాడు. ప్రతి హిందూ గృహంలో సలసల కాగే నూనె వుండాలని. మరిగే ఆ నూనెను మ్లేచ్ఛులైన ముస్లింలపై పోయాలని రెచ్చగొడతాడు. లాలాజీ అనే వ్యాపారవేత్త దాడులలో ఉపయోగించే కర్రల కొనుగోలుకు విరాళం ఇస్తాడు. తీరా ఆ లాలాజీ ఇంటికి వచ్చేసరికి ఆయన కుమారుడు రణవీర్ మతోన్మాదం నెత్తికెత్తించుకుని దేవవ్రత్ వెంటతిరుగుతుంటాడు. రణవీర్‌కు దీక్ష ఇవ్వాలంటే ఒక కోడిని చంపి చూపించాలని షరతు పెడతాడు దేవవ్రత్. బాగా తంటాలు పడి ఆ పని పూర్తి చేస్తాడు రణవీర్. వెంటనే అతనికి ముస్లింలపై దాడులు చేసే 'దీక్ష' ఇవ్వబడుతుంది. వేడి నూనె సిద్ధం చేసుకునే గంగాళం కోసం ముందు హిందూ వ్యాపారిపైన దాడి చేస్తాడు! నగరంలో ఉద్రిక్తత పెరుగుతున్నా రిచర్డ్ కర్ఫ్యూ విధించేందుకు ఇష్టపడడు. కాంగ్రెస్, ముస్లింలీగ్, కమ్యూనిస్టుల అభ్యర్థనను ఏవేవో కుంటి సాకులతో అడ్డుకుని ఘర్షణలు ఎగదోయడానికే కారకుడవుతాడు. ఈలోగా మత పరమైన హత్యలతో వాతావరణం ఉద్రిక్తమవుతుంది. పందిని చంపి పడేసినందుకు ప్రతిగా ఆవును కూడా చంపినట్టు కథనాలు వ్యాపిస్తాయి. మత కలహాలు జరిగాయంటూ హిందువులను అప్రమత్తం చేసేందుకు కొండపైన ఎప్పుడో ఏర్పాటు చేసిన గంటకు మరమ్మత్తులు చేసి మళ్లీ మోగిస్తారు. హిందూ ముస్లిం, సిక్కు మతస్తులందరిలోనూ భయోత్పాతం అలుముకుంటుంది.

తను చంపిన పంది కారణంగా ఇంతటి ఘోరం జరిగిందని తెలుసుకున్న నత్తూ కదిలిపోతాడు. ఆ బాధలో మనిషి తలకిందులై పోతాడు. చివరకు దాచుకోలేక భార్య దగ్గర బయిటపడతాడు. అయితే ఇందులో తన ప్రమేయం లేదని సర్దుకుంటాడు.మరోవైపున లీజా మత ఘర్షణలను చూసి చలించి పోతుంది. వాటిని నివారించకపోగా ఎగదోస్తున్న భర్తపై కోపగించుకుంటుంది. "వాళ్లలో వాళ్లు పోట్లాడుకోకుండా ఒక్కటై మనమీద పోట్లాడ్డం మంచిదా?" అని ప్రశ్నిస్తాడు రిచర్డ్. వాతావరణం భయోద్విగ్నంగా మారిపోతుంది. చచ్చిన జంతువులు, మనుషుల కళేబరాలు చాలా చోట్ల కనిపిస్తాయి. హిందూ మతోన్మాదం తలకెక్కించుకున్న రణవీర్ తండ్రి హిందూ దాత లాలాజీ కూడా ప్రాణ భయంతో పారిపోతాడు. షా నవాజ్ అనే ముస్లిం వ్యాపారి వారికి రక్షణ నివ్వడమే కాక ఆ వాతావరణంలో వెళ్లి లాలాజీ ఇంట్లోంచి నగల పెట్టె తీసుకొస్తాడు. అయితే ఆ వచ్చే సమయంలో అక్కడి పనివాడి తలపై పిలక చూసి నిష్కారణంగా చంపేసి వస్తాడు. కమ్యూనిస్టు నాయకుడు దేవదత్ అతని సహచరులు మాత్రమే ఇలాంటి వాతావరణంలోనూ శాంతి కోసం ప్రచారం చేస్తుంటాడు. రణవీర్ మాత్రం తన స్నేహితులను వెంటేసుకుని మ్లేచ్ఛులనబడే ముస్లింలను చంపేందుకు వేట సాగిస్తాడు. అయితే ఆ సందర్భంలో కూడా ధనవంతులూ, బలవంతులూ అయిన ముస్లింల జోలికి పోడు. నిస్సహాయులూ, ఏకాకులూ, వృద్ధులూ ఇలాటి వారి కోసం వెతుకుతాడు. చివరకు ఒక ముసలి అత్తరు సాహెబును ఎంచుకుంటారు. వీళ్లు ఇలాటి పరిస్థితుల్లో తిరగడం మంచిది కాదని ఆ సాయిబు పలకరిస్తే వెంటనడుస్తూ హఠాత్తుగా పొడిచేస్తారు.

హర్నామ్ సింగ్ టీ కొట్టు నడుపుతుంటాడు. అన్ని మతాల వారికి అది కూడలి. తనకేమీ భయం లేదని నిశ్చింతగా వుంటాడు. అయితే బాగా పరిచితుడైన ముస్లిం వచ్చి హెచ్చరించి వెళ్లాక అక్కడి నుంచి భార్యతో సహా బయిలుదేరతాడు. దంపతులు నానా కష్టాలు పడి ఒక ముస్లిం ఇంట్లో ఆశ్రయం సంపాదిస్తారు. అయితే ఆ ఇంట్లో ఆడవాళ్లు అటకపై దాస్తారు.అక్కడ ఆయనకు తన డబ్బు పెట్టె కనిపిస్తుంది. తర్వాత ఆ ఇంట్లో మగవాళ్లు కూడా చూస్తారు గాని వదిలేస్తారు.

ఇంకో వైపున గురుద్వారాలో సిక్కులందరూ చేరి ప్రార్థనలు చేస్తుంటారు. వారి పాటల్లో మహ్మదీయులతో పోరాడిన ఘట్టాలుంటాయి గాని బ్రిటిష్ వారి గురించి ఒక్క మాటైనా వుండదు! చుట్టూ వున్న మహ్మదీయులేమో ఆయుధాలు పోగేసుకుని వుంటారు. ఇలాటి పరిస్థితుల్లో అనుకోకుండా ఒక సిక్కుపై దాడి జరిగి మరణిస్తాడు. దాంతో సిక్కులందరూ ఆయుధాలు తీసుకుని బయిలుదేరతారు. మహ్మదీయులు గురుద్వారాపై దాడి చేస్తారు. ఆ సంకుల సమరంలో సిక్కు మహిళలు సామూహికంగా వెనకబావిలో దూకి మరణిస్తారు దేశ విభజనకు ముందున్న మత మారణకాండను కళ్లకు కట్టే ఇలాంటి అనేకానేక ఘటనల తర్వాత ముగింపులో శాంతి సమావేశం జరుగుతుంది. మరో వైపున లిజా తన భర్త రిచర్డ్ చెప్పే గొప్ప మాటలను మధ్యలో అడ్డుకోవడంతో నవల ముగుస్తుంది.

భీష్మ సహానీ రాసిన ఈ నవల గుండెను బరువెక్కించే వాస్తవ గాథ. భిన్న మతాలతో కూడిన ఈ దేశంలో మతతత్వ శక్తుల వినాశకర పాత్ర, వారిని ఉపయోగించుకున్న బ్రిటిష్ వారి విష వ్యూహాలూ, కాంగ్రెస్ నేతల అవకాశవాద వూగిసలాటలు, కమ్యూనిస్టుల ఎదురీత వీటన్నిటితో పాటు గ్రామీణ వాతావరణం, సామాన్య ప్రజల సంఘర్షణలు వగైరాలను అత్యద్భుతంగా చిత్రించారు. అన్నదమ్ముల్లా ఆత్మీయంగా మెలిగిన వారే అకారణంగా గొంతులు కోసుకున్న అమానుషత్వం గురించి తెలుస్తుంది.పంజాబ్‌లో మిగిలిన చోట్లకన్నా మతమారణకాండ చాలా తీవ్రస్థాయిలో సాగింది. ముస్లింలు దాదాపు తుడిచిపెట్టబడ్డారు. ఇప్పుడు అక్కడ హిందూ ముస్లిం ఘర్షణలు జరక్కపోవడానికి కారణం అదే!

భీష్మ సహాని నవల దూరదర్శన్‌లో ప్రసారమవుతున్నప్పుడు ఆరెస్సెస్ వారు దూరదర్శన్ స్టూడియోలపై దాడి చేసి విధ్వంసానికి పాల్పడటానికి కారణం అదే (మరో వైపు రామాయణ్ ప్రసారానికి పూజలు చేశారు! రెంటిలోనూ మతతత్వమే) వారికి ఈ పుస్తకంపై అంత కోపం ఎందుకో నవల చదివితే తెలుస్తుంది. ఒక క్రమపద్ధతిలో పరమత ద్వేషం రగిలించడమే కాక హత్యాకాండకు సమాయత్తం చేయడం వారికే చెల్లింది. వాటన్నిటినీ నవల కళ్లకు కట్టి చూపుతుంది. దాంతో పాటే ఇతర మతతత్వాలనూ ఎండగడుతుంది.వాస్తవానికి నవలలో కథనమే దృశ్య కావ్యంలా వుంటుంది.మనమే ఆ వాతావరణంలో ఆ ప్రాంతంలో వున్నామనిపిస్తుంది.ఇప్పుడు తప్పక చదవాల్సిన నవల ఇది. యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అనువాదానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు కూడా దక్కింది.

తమస్

హిందీ మూలం: డాక్టర్ భీష్మ సహానీ

తెలుగు సేత :డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్

వెల : 90/-, పేజీలు : 181

ప్రతులకు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్- 500001.

వీరి వీరి గుమ్మడి పండు

జవాబు

వీరి పేరు

మైఖేల్

జాక్సన్

సినిమా కబుర్లు

క్రీస్తుకి సిలువ... నాకు సంకెళ్ళు

చందు

'రారాజు క్రీస్తు' సినిమాలో జీసస్ పాత్రకు ఎంపికయ్యాను. రాముడు, కృష్ణుడంటే రామారావుగారే గుర్తుకొస్తారు. మనం కూడా క్రీస్తు పాత్రలో మెప్పించామంటే కెరీర్‌కు తిరుగుండదు, ఇండస్ట్రీలో నిలబడిపోతాననుకున్నా. ఇక చేతినిండా సినిమాలే సినిమాలని ఊహించుకున్నా. సినిమా ప్రెస్‌మీట్ పెట్టారు. భూషణ్ అనే ఫొటోగ్రాఫర్ వచ్చి "విజయ్‌చందర్‌గారూ.. మీ ఆశయం ఏంటని" అడిగారు. మంచి హీరోగా పేరు తెచ్చుకోవాలనుకుంటున్నానన్నాను. "మంచి హీరో అవ్వాలనుకుంటున్నారు! మరి అలా అయ్యే పరిస్థితి కనబడడం లేదు కదా!" అన్నారు. అదేంటండి.. అలా అంటారు. ఒన్ ఆఫ్ ది బెస్ట్ క్యారెక్టర్ ఏసు పాత్రలో నటిస్తున్నాను... ఇంకా రెండు, మూడు ఆఫర్లున్నాయి. కౌబాయ్‌గా నటించబోతున్నాను. 'అది కాదండి. సినిమా ఇండ్రస్ట్రీలో ఒక సెంటిమెంట్ ఉంది. క్రీస్తు వేషం వేసినవారు ఎవరూ బతకరని, నామరూపాలు లేకుండా పోతారని అంటారు. ఎమ్జీఆర్‌గారు కూడా జీసస్‌గా నటించడానికి ఒప్పుకుని చివరికి సెంటిమెంట్ విషయం తెలుసుకుని విరమించుకున్నారట! ఈ సెంటిమెంట్ మీకూ వర్తిస్తే హీరో కాలేరు కదండీ' అన్నారు. మీరే మమ్మల్ని ప్రోత్సహిస్తారు. మళ్ళీ మీరే ఇలాంటివి చెబుతారు. ఏమైనాసరే క్రీస్తుగా నటిస్తానన్నాను. 'మరి రామారావుగారు దేవుడి వేషాలు వేసేటప్పుడు ఎంతో నిష్టగా ఉండేవారు కదా. జీసస్‌గా నటించేటప్పుడు ఇదే రకంగా నిష్టానియమాలతో ఉందామనుకుంటున్నారా?' అని అడిగారు. అలాగే చేద్దామనుకుంటున్నానని చెప్పాను. 'ఒకవైపు జీసస్‌గా నటిస్తూ మరోవైపు వేరే చిత్రంలో క్లబ్ డాన్సుల్లో కనిపించడం ఎంతవరకు సమంజసం. చూసే జనం ఇబ్బంది ఫీలవుతారు కదా' అన్నారు. మీరంది కరెక్టే. 'రారాజు క్రీస్తు' పూర్తయ్యేవరకూ మరే చిత్రంలోనూ నటించనని చెప్పాను. 'అయితే మీరు మళ్ళీ మంచి హీరో అవ్వలేరండి'. అదేంటి సార్! "రారాజు... క్రీస్తు' పూర్తయిన తర్వాతే మరో సినిమాలో యాక్ట్ చేస్తానంటున్నారు కదా! మరి ఈ సినిమా ఆగిపోతే ఏం చేస్తారండి?' అన్నారు. క్రీస్తుకి సిలువేసినట్లు జర్నలిస్టు నాకు సంకెళ్ళు వేసేశాడు. 'రారాజు క్రీస్తు' పూర్తయ్యే వరకు వేరే సినిమాలో నటించనని పేపర్ స్టేట్‌మెంట్ ఇచ్చా. **1974**లో మొదలుపెట్టిన ఈ సినిమా 1978 వరకూ రకరకాల మలుపులు తిరిగింది. ఈలోపు విలన్ వేషాలు వేసే కృష్ణంరాజుగారు కథానాయకుడు అయిపోయారు. నాకేమో విలన్ ఆఫర్లు రావడం మొదలుపెట్టాయి. సినిమా పూర్తయ్యేవరకు వేరే చిత్రాల్లో నటించనని పేపర్ స్టేట్‌మెంట్ ఇచ్చివున్నా. ఈక్రమంలో ఆ నాలుగు సంవత్సరాలు ఇంకో చిత్రంలో చిన్న వేషం కూడా వేయలేదు.



'కరుణామయుడు' సినిమా డిసెంబర్ 21న రిలీజైంది. మొదటి మూడు, నాలుగు రోజులు థియేటర్‌లో 30, 40 మంది ప్రేక్షకులు మాత్రమే ఉండేవారు. 26 మార్నింగ్ షో నుంచి సినిమా అందుకుంది. టిక్కెట్లు దొరికేవి కాదు. సినిమా చూడడానికి బళ్ళు కట్టుకుని వచ్చేవారు. టిక్కెట్లు దొరక్క మూడు నాలుగు రోజులు రోడ్లపై బళ్ళు పెట్టుకుని దాని కిందే వంట చేసుకునేవారు. సినిమా చూసి ఒక అర గంట సేపు భోరుమని ఏడ్చేసి ఆనందంగా ఇళ్ళ కెళ్ళేవారు. ముళ్ళ కిరీటం పెట్టే సీన్ రావడం ఆలస్యం కన్నీరు పెట్టడం మొదలుపెట్టేవారు. కొత్తగా కట్టిన థియేటర్ల యజమానులు ప్రారంభ సినిమాగా 'కరుణామయుడు' ప్రదర్శిస్తామని ప్రింట్లు అడిగేవారు. **విజయ్‌చందర్** అంటే నేనెవరో చాలామందికి తెలీదు. 'కరుణామయుడు' విజయ్‌చందర్ అంటేనే గుర్తు పడతారు.

క్రీస్తు క్యారెక్టర్ ఇంకా ఎంటర్ కాకుండానే ఫైనాన్స్ ప్రాబ్లమ్స్ రీత్యా 'రారాజు క్రీస్తు' ఆగిపోయింది. ఈలోపు గార్మెంట్స్ (పిల్లో కవర్స్, బెడ్ షీట్స్...), హ్యాండ్‌లూమ్స్‌ను విదేశాలకు ఎగుమతి చేసే వ్యాపారం చేశా. అందులో సక్సెస్ అయ్యే టైంలో ఓ ఆర్డర్‌ను సకాలంలో అందించకపోవడంతో ఐదు లక్షల సరుకు మిగిలిపోయింది. ఆఫీసు నిండా అవే. ఈలోగా ఆగిపోయిన సినిమాను మనమే పూర్తిచేద్దామన్న ఆలోచన వచ్చింది. సినిమా ఆగిపోయి అప్పటికి రెండు సంవత్సరాలు దాటింది. దీంతో ఫ్రెష్ కథతో భీమ్‌సింగ్‌గారి దర్శకత్వంలో 'కరుణామయుడు' తీయడం మొదలుపెట్టాం. మిగిలిపోయిన గార్మెంట్స్‌ను చిత్రానికి

వాడుకున్నాం. అందుకే కరుణామయుడు చూస్తే రకరకాల కలర్స్‌లో కనబడుతుంది. కాస్ట్యూమ్స్ కుట్టించడానికి ఏడాది పట్టింది. 2,500 మందికి బట్టలు కుట్టించాం. సినిమా నిర్మాణ బాధ్యతలు తీసుకున్నాక మళ్ళీ ఫైనాన్స్ ప్రాబ్లమ్. ఐదు వేలు... ఐదు వేలు... చొప్పున ఎవరన్నా అప్పు ఇవ్వకపోతారా అని గడ్డాలు పెంచేసి రాష్ట్రం మొత్తం తిరిగాను. కనబడిన వారినల్లా డబ్బడిగేసేవాణ్ణి.

పేకాట సంపాదనతో 60 శాతం 'కరుణామయుడు'

1977 జనవరి 13న 'కరుణామయుడు' స్టార్ట్ చేశాం. 1978 డిసెంబర్ 21న సినిమా రిలీజ్ చేశాం. 'కరుణామయుడు' తీస్తున్నప్పుడు పడ్డ కష్టాలు, ఎదుర్కొన్న ఆటంకాలు, విడుదలప్పుడు పడ్డ ఇబ్బందులతో ఓ పుస్తకం రాయాలనుకుంటున్నాను. నాకెందుకిన్ని కష్టాలని కళ్ళెంట నీళ్ళు పెట్టుకుని ఏడ్చిన రోజులున్నాయి. ఈ సినిమా పూర్తయితే నీ జోలికి రాను. నీ పేరెత్తను. ఏదో నాలుగు వేషాలేసుకుని బతకనీ.. అని ఏసుక్రీస్తుతో మొరపెట్టుకున్నాను. సినిమా సగంలో ఉంది. చేతిలో రెండు వేలుంది. మా బాబు (నాన్న) నేర్పిన విద్య ఉంది కదా. పేకాటాడేశా. గెలిచిన సొమ్మును ఆర్టిస్టులకు అడ్వాన్సుల కింద, సినిమా అవసరాల నిమిత్తం వాడాను. పేకాట మీద సంపాదించిన సొమ్ముతో 60 శాతం 'కరుణామయుడు' పూర్తి చేశానంటే మీరు నమ్మరు. అప్పట్లో సినిమాకు 29 లక్షలైంది. చిత్రానికి 15 మంది అసిస్టెంట్ డైరెక్టర్లు. 16 మంది మేకప్‌మెన్లు. 10 రోజుల షూటింగ్ పూర్తికాగానే దర్శకుడు భీమ్‌సింగ్‌గారు చనిపోయారు. ఆయన బావమరిది తిరుమలగారు, నేను కలిసి సినిమా పూర్తి చేశాం. సగం చిత్రానికి నేనే డైరెక్షన్ చేశాను. నాకు తెలిసి ఇన్ని కష్టాలు పడి తీసి చరిత్రలో నిలిచిపోయిన సినిమా లేదు. రిలీజైన రోజు నుంచి ఇప్పటి వరకూ ఆడుతూ... ఇంకా ఆడుతూనే ఉంటుందంటే అది ఒక్క కరుణామయుడే. అతిశయోక్తి కాదు. ఎందుకంటే 16 ఎం.ఎం ప్రింట్స్ కొన్ని వేలున్నాయి. వీటికి థియేటర్లు అక్కర్లేదు. 16 ఎం.ఎం. ప్రింట్స్ కొండల్లో, కోనల్లో తిరుగుతూనే ఉంటాయి. ఏ సినిమాకూ లేనన్ని నాలుగు నెగిటివ్స్ దీనికున్నాయి. ఈ చిత్రాన్ని 16 భాషల్లో డబ్ చేశాం.

గొప్పగా ఉందంటారు... కానీ ఆడదంటారు

ఓ డిస్ట్రిబ్యూటర్ విడుదలకు ముందు సినిమా చూసి బాగుందని అభినందించారు. దీంతో సినిమా కొనుక్కుంటారని లోపల ఆనందపడుతుంటే... 'చూడు విజయ్ చందర్... సినిమా గొప్పగా తీశావ్. కానీ ఒక్కటి చెబుతాను. నువ్వు తీసింది క్రిస్టియన్ పిక్చర్. ఆంధ్రప్రదేశ్‌లో క్రిస్టియన్స్ రెండు శాతం ఉంటారు. అందులో పేదవాళ్ళే ఎక్కువ. పైగా వాళ్ళ మతంలో సినిమాలు చూడకూడదన్న రూల్ ఒకటుంది. పెద్దోళ్ళు, ముసలోళ్ళు సినిమాలు చూడరు. ఇంకా నీ సినిమా ఎవరు చూస్తారయ్యా! ఒక పని చేయి. 16 ఎం.ఎం. ప్రింట్ తీసుకుని ప్రతి ఆదివారం చర్చి బయట షో వేసుకుంటే ఎంతో కొంత వస్తుంది. అంతకంటే నీకు ఏమీ చెప్పలేనయ్యా' అన్నారు. ప్రముఖ డిస్ట్రిబ్యూటర్లు చాలామందికి సినిమా చూపించినా ప్రయోజనం లేకపోయింది. సినిమానేమో గొప్పగా ఉందంటారు. కానీ ఆడదంటారు. తారకరామా డిస్ట్రిబ్యూషన్ అధినేత అనుమోలు శేషగిరిరావుగారి అబ్బాయి జగన్మోహనరావు సినిమా గురించి విని షో వేయమని నా క్లోజ్ ఫ్రెండ్ కానూరి సత్యనారాయణ ద్వారా అడిగించారు. సినిమా చూపించా. 'ఆంధ్రా డిస్ట్రిబ్యూషన్ చేసి పెడతాను. రెండు లక్షలు అడ్వాన్స్ ఇస్తాను' అన్నారు. దీంతో నాకు ఒక్కసారిగా ఆశ్చర్యమేసింది. సినిమా రిలీజ్ చేయడమే గగనమైపోతోంది. పైగా రెండు లక్షలు ఇస్తానంటున్నాడు. ఇంతకంటే మహానుభావుడు జీవితంలో దొరకడనుకుని ఒకే అన్నాను.

'కరుణామయుడు' విజయ్‌చందర్

'కరుణామయుడు' సినిమా డిసెంబర్ 21న రిలీజైంది. మొదటి మూడు, నాలుగు రోజులు థియేటర్‌లో 30, 40 మంది ప్రేక్షకులు మాత్రమే ఉండేవారు. 26 మార్నింగ్ షో నుంచి సినిమా అందుకుంది. టిక్కెట్లు దొరికేవి కాదు. సినిమా చూడడానికి బళ్ళు కట్టుకుని వచ్చేవారు. టిక్కెట్లు దొరక్క మూడు నాలుగు రోజులు రోడ్లపై బళ్ళు పెట్టుకుని దాని కిందే వంట చేసుకునేవారు. సినిమా చూసి ఒక అర గంట సేపు భోరుమని ఏడ్చేసి ఆనందంగా ఇళ్ళకెళ్ళేవారు. ముళ్ళ కిరీటం పెట్టే సీన్ రావడం ఆలస్యం కన్నీరు పెట్టడం మొదలుపెట్టేవారు. కొత్తగా కట్టిన థియేటర్ల యజమానులు ప్రారంభ సినిమాగా 'కరుణామయుడు' ప్రదర్శిస్తామని ప్రింట్లు అడిగేవారు. విజయ్‌చందర్ అంటే నేనెవరో చాలామందికి తెలీదు. 'కరుణామయుడు' విజయ్‌చందర్ అంటేనే గుర్తు పడతారు.

క్రీస్తు చరిత్ర ఆధారంగా వచ్చిన చిత్రాలు ఒక్కటీ చూడలేదు. చూడమని చాలామంది బలవంత పెట్టారు. చూస్తే అనుకరణ అయిపోతుందని చూడలేదు. కాకపోతే ఆ రోజుల్లో చాలామంది మత పెద్దలను కలిసి ఏసు గొప్పదనం ఏంటి? ఆయన ఎప్పుడైనా నవ్వారా? కళ్ళెంట నీళ్ళు పెట్టుకున్నారా? కోపమొచ్చిందా?... ఇలా అడిగి తెలుసుకున్నాను. దారి తప్పిన మానవుల్ని సన్మార్గంలో పెట్టడానికొచ్చిన వ్యక్తిగా ఏసును భావించి అందుకనుగుణంగా నటించాను.

మూడు ప్రసాదాలు

1986లో 'శ్రీ షిర్డీసాయిబాబా మహత్యం' చిత్రంలో షిర్డీ సాయిబాబాగా నటించాను. బాబాని చూస్తే మీ నడక, మీ బాడీ మూమెంట్సే గుర్తొస్తాయండి అని ఇప్పటికీ అంటుంటారు. రాముడిగా, కృష్ణుడిగా రామారావుగారు నటించిన తర్వాత ఆ దరిదాపుల్లోకి ఎవ్వరూ వెళ్ళలేదు. వెళ్ళలేరు కూడా. నా తర్వాత క్రీస్తు పాత్ర చాలామంది వేశారు. సాయిబాబాగా చాలామంది నటించిన సంగతి తెలిసిందే. 'కరుణామయుడు', సాయిబాబు, మా తాతగారు టంగుటూరి ప్రకాశం పాత్రలు భగవంతుడు నాకు ఇచ్చిన మూడు ప్రసాదాలుగా భావిస్తాను.

సేవా కార్యక్రమాలకు యస్.ఇ.జడ్.లు లేవా?

సినిమా ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో పెద్ద హీరో అయిపోవాలనుకునేవాణ్ణి. లక్షలకు లక్షలు డబ్బు సంపాదించాలి. బాగా ఆస్తులు సంపాదించుకోవాలి. స్వార్థం తప్ప మరోటి ఉండేది కాదు. నేను నటించిన భక్తి చిత్రాల ప్రభావం పడి ఈ జన్మకు అర్థం, కారణం ఉంటుందనిపించింది. సమాజానికి ఏం చేశాం? అని ప్రశ్నించుకున్నాను. వృద్ధాశ్రమం కట్టాలన్న భావన 'కరుణామయుడు' పాత్ర పోషించడం ద్వారా వచ్చిందే. అందుకే హైదరాబాద్‌కు 60 కిలోమీటర్ల దూరంలో ఓ 20 ఎకరాలు సేవా కార్యక్రమాలకు అప్పగిస్తున్నాను. స్థోమత ఉన్న సేవా సంస్థలను ఐడెంటిఫై చేసి.. అభివృద్ధి చేయడానికి ముందుకొస్తే కొంత స్థలాన్ని ఇద్దామనుకుంటున్నాను. ఇప్పటికి ఎనిమిది ఎకరాలు ఇచ్చివున్నాం. 'మా' (మూవీ ఆర్టిస్టు అసోసియేషన్)కు రెండెకరాలు, నిర్మాతలమండలికి రెండు, రైటర్స్ అసోసియేషన్‌కు ఎకరం ఇచ్చాను. టీవీ ఆర్టిస్టుకు, టెక్నీషియన్స్‌కు జర్నలిస్టులకు ఎకరం చొప్పున ఇవ్వాల్సివుంది. యస్.ఇ.జెడ్.లని ప్రభుత్వం వందలు, వేల ఎకరాలు కేటాయిస్తోంది! మరి సేవా కార్యక్రమాలకు యస్.ఇ.జెడ్.లు లేవా? 'భూమంతా ఇచ్చేస్తున్నావ్.... నీకెవరు ఇస్తారు?' అని సన్నిహితులు అంటుంటారు. మనం కేవలం నిమిత్త మాత్రులం.

రామకృష్ణ పరమహంస, అంబేద్కర్‌గా నటిస్తా

ఇక రామకృష్ణ పరమహంస, అంబేద్కర్ పాత్రల్లో నటించాలన్న కోరిక మిగిలింది. ఎప్పటికైనా ఆయా పాత్రలు పోషిస్తాను. నా దృష్టిలో రామకృష్ణ పరమహంస గొప్ప తత్త్వవేత్త. అంబేద్కర్‌ను దేవుడిగానే చూస్తాను. ఏడాది తర్వాత ఈ చిత్రాలను నా దర్శకత్వంలో తీస్తాను.



అక్షరదళాలు

నానీలు
డా॥ పి. శేషాద్రి
వెల : 40/-
ప్రతులకు : శ్రీమతి పి. వినత
శ్రీసాయి నిలయం
ఇం.నెం.3-18-170
ప్రగతి నగర్
రామాంతపూర్
హైదరాబాద్-500013.

నీలోత్పల

యార్లగడ్డ మోహన్‌రావు
వెల : 50/-,పేజీలు : 50
ప్రతులకు : 1,కళా గౌతమి,
7-29-7, టి-నగర్,
రాజమండ్రి-533101.
2.వై. గ్రేస్ వరప్రసాద్
W/O వై. మోహన్ రావు
45-4-3, ఆంధ్రా నగర్,
బైపాస్ రోడ్, రాజమండ్రి.



కొత్త పుస్తకాలు

అక్షర "హాస్య వనం"

(హాస్య కథా కదంబం)

వందేళ్ల తెలుగు కథకు మళ్లీ మంచిరోజులొస్తున్నాయ్ అనిపిస్తోంది ఇటీవల వెలువడుతున్న కథా సంకలనాలు చూస్తుంటే! అకాడమీలు, విశ్వవిద్యాలయాలు, కొన్ని సంస్థలు, కొందరు వ్యక్తులు, సంవత్సరాల వారీగా కథా సంకలనాలు (ఆ సంవత్సరంలో ప్రచురణైన మంచి కథల్ని ఎంపిక చేసుకుని) వెలువరిస్తున్నారు. హాస్య కథలు అనగానే మునిమాణిక్యం, పానుగంటి, చింతా దీక్షితులు, భమిడిపాటివారు, ముళ్లపూడివారు జ్ఞప్తికి వస్తారు (సినిమాల్లో జంధ్యాల). 2009 లో ద్వితీయ సంకలనం తెస్తానంటున్నారు శ్రీమతి కె. వసంతా ప్రకాష్. ఇది తొలి ప్రయత్నం అయినా... మంచి ప్రయత్నంగా పేర్కొనాలి. నెలంతా చదువుకొనే రీతిగా 30 కథలు ప్రచురించిన కొత్త, పాతల మేలు కలయికలా ప్రముఖ కథకులతో పాటు కొత్త వారిని ఎంపిక చేయడం సంకలనకర్త అభిరుచికి అద్దం పడుతుంది.

భరాగో, అవసరాల రామకృష్ణారావ్, జి.ఆర్.మహర్షి, విహారి, చిలుకూరి దేవపుత్ర, మైనంపాటి భాస్కర్, గుండు సుబ్రహ్మణ్య దీక్షితులు, పన్నాల సుబ్రహ్మణ్య భట్టు, జీడిగుంట రామచంద్రమూర్తి, శంకరమంచి పార్థసారథి, బి.వి.రమణారావు, వియోగి లాంటి అగ్రశ్రేణి కథకుల హాస్య కథలు... పాఠకుణ్ణి ఏకబిగువున చదివిస్తాయి.

సంకలన కర్త వసంతప్రకాష్ రాసిన "పగలేపులి" (పేజీ 177) పూర్తి హాస్యకథే. కానీ రామారావు మాటలు... పిట్టలదొర వేషగాణ్ణి గుర్తుకు తెస్తాయి. పల్లెసీమల్లో చాలామంది బయట పులిలా ఫోజు కొట్టినా ... ఇల్లాలి ముందు... పిల్లుల్లా నెమ్మదిగా ఉంటారు. జానకమ్మ పాత్రను చక్కగా మలిచారు కవయిత్రి. పన్నాల సుబ్రహ్మణ్య భట్టు రాసిన "పెసరట్టు తెచ్చిన పేచీ" పూర్తిగా హాస్యంతో నిండిన పండిన కథ.

> అక్షర "హాస్య వనం"
> (హాస్య కథా కదంబం)
> సంకలన కర్త : శ్రీమతి కె. వసంతా ప్రకాష్
> వెల :120 రూ॥
> పేజీలు : 237.
> సంకలన కర్త, 43/21 , నర్సింగ్ రావు పేట,
> కర్నూలు, ఫోన్ : 9392616234.

ఈ కాలంలో కంప్యూటర్ చదువులు చదువుకున్నా పులుసు దింపగలవా అనే అడుగుతారు. వేపుడు వచ్చా అనే వేళాకోళం చేస్తారు. అల్జీరియా వెళ్లినా... అమెరికా వెళ్లినా నీ గంజి నువ్వు కాచుకోవలసిందే..."(పేజీ 171) ఇలాంటి పదునైన మాటలతో పై కథ హాస్యంగా సాగుతుంది. సాహిత్య సంస్థలు... సన్మానాల భాగోతం... డబ్బు కలెక్షన్స్ గురించి వ్యంగ్యంగా పి.వి.బి. శ్రీరామమూర్తి రాసిన "అవార్డులిస్తాం! చందా కట్టండి' (పేజీ 99) కథ హైదరాబాద్‌లోని కొన్ని సాంస్కృతిక సంస్థల్ని గుర్తుకు తెచ్చింది.... మధ్య తరగతి మానవుని అంతరాల్ని హాస్యంతో, విషాదంతో, ఆవిష్కరించిన "విహారి" "ఒక ద్విపద"(పేజీ77) చాలా బాగుంది. "భరాగో" రాసిన "అతిసార వ్యాధి"(పేజీ7) "మేస్టారూ! గుర్తున్నానా?" అవసరాల రామకృష్ణారావుగారి కథ, డాక్టర్లు, రచయితలపై సెటైరిక్‌గా (వ్యంగ్యంతో) ఉంది. అన్ని కథలు.... నవ్విస్తాయి... హాస్యాన్ని అందిస్తాయి.

తంగిరాల చక్రవర్తి



దుగ్గిరాల ఉగ్గడాలు

నానీలు
దుగ్గిరాల సోమేశ్వరరావు
వెల : 30/-
ప్రతులకు :
దుగ్గిరాల సోమేశ్వరరావు
6-3-668/10/45
దుర్గానగర్ కాలనీ, పంజగుట్ట
హైదరాబాదు-500082.

మగ్గం మన గుండెకాయ

వచన కవితా సంపుటి
బల్లా విశ్వనాథం
వెల : 30/-,పేజీలు : 56
ప్రతులకు : బల్లా విశ్వనాథం
(సిద్ధాంతి & పురోహితులు)
వీరభద్రుడి గుడి వీధి,
బ్రహ్మాపురం,
పెదన మండలం,
కృష్ణా జిల్లా.

మొహం మీదే...

వావ్! మొక్కజొన్న పొత్తు, పుచ్చకాయ, చెర్రీ పండు, పళ్ల బుట్ట, ట్వీటీ, గర్భస్థ శిశువు, కూర్మం...ఎంత బావున్నాయో చూడ్డానికి! ఇంతకీ వీటన్నిటికీ కాన్వాస్ ఏంటో గమనించారా! ఓ మనిషి మొహం. మేమూ మీకంటే ఎక్కువే ఆశ్చర్యపోయామండీ మొదట చూసినప్పుడు. ఇంతకీ మొహాన ఇన్ని రంగులు పులుముకున్న పెద్దమనిషి ఎవరనుకున్నారు! జేమ్స్ కున్. అమెరికాకు చెందిన ఈయనగారు ఇలాంటి [illegible]మ్మలెన్నిటికో తన మొహాన్నే కాన్వాస్‌గా చేశాడు. చూడ్డానికి [illegible] వున్నా... ఆ రంగులు పులుముకోవడం...అందునా ముక్కులో...రంగు వేసుకోవాల్సి వచ్చినప్పుడు... తర్వాత దాన్ని కడగాల్సి వచ్చినప్పుడు మాత్రం చాలా ఇబ్బందిగా వుంటుందంటాడు. కాస్త ఎక్కువగా అనిపించినా ... కళాకారుడు కదండీ.

కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీకూ్కడా వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకొని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్‌ఫోటోను అతికించి పోస్ట్ చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలు చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్

కలంస్నేహం, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం. 1, అశోక్‌నగర్, హైదరాబాద్.

పేరు: బి. నారాయణ
చదువు: 9వ తరగతి
వయస్సు: 14 సం॥
స్కూలు: జడ్.పి.హెచ్.ఎస్
లక్ష్యం: టీచర్ కావటం
హాబీలు: చదవటం,
పాటలు పాడటం,
చిరునామా: బి. నారాయణ
పెద్ద కొడప్గల్(గ్రా)
బిచ్కుంద(మం), నిజామాబాద్.

పేరు: కె. సంతోష్ కుమార్
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: జడ్.పి.హెచ్.ఎస్
లక్ష్యం: కంప్యూటర్ ఇంజనీర్ కావడం
హాబీలు: కంప్యూటర్ గేమ్స్ ఆడటం.
పుస్తకాలు చదవటం,
చిరునామా: కె. సంతోష్ కుమార్
కేరాఫ్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
వర్ని, నిజామాబాద్.

పేరు: కె. వెంకటయ్య
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: బి.పి.హెచ్.ఎస్ హై స్కూల్,
లక్ష్యం: డాక్టర్ కావటం
హాబీలు: పుస్తకాలు
చదవటం,
చదరంగం ఆడటం.
చిరునామా: కె. వెంకటయ్య
సన్నాఫ్: కె.పెంటయ్య
టంకర్(గ్రా), హాన్వాడ (మం), మహబూబ్ నగర్.

పేరు: ముంజ . అనిల్
చదువు: 7వ తరగతి
వయస్సు: 13 సం॥
స్కూలు: జిల్లా పరిషత్ సెకండరీ
ఉన్నత పాఠశాల
లక్ష్యం: డాక్టర్ కావటం
హాబీలు: క్రికెట్ ఆడటం, చదవటం.
చిరునామా: ముంజ . అనిల్
సన్నాఫ్ : రాజా గౌడ్,
కథలాపూర్(మం), కరీంనగర్.

పేరు: ఎం.నవీన్
చదువు: 9వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: జిల్లా పరిషత్ సెకండరీ
ఉన్నత పాఠశాల
లక్ష్యం : సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావడం
హాబీలు: క్రికెట్ ఆడటం,
చదవటం,
లైబ్రరీకి వెళ్లటం.
చిరునామా: ఎం.నవీన్
సన్నాఫ్ : రాజా గౌడ్,
కథలాపూర్(మం), కరీంనగర్.

పేరు: వి. సురేష్
చదువు: 10వ తరగతి
వయస్సు: 14 సం॥
స్కూలు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
లక్ష్యం: హీరో కావటం,
లేదా డాక్టర్ కావటం.
హాబీలు: చదవటం,
డాన్స్ చేయటం, క్రికెట్ ఆడటం.
చిరునామా: వి. సురేష్
సన్నాఫ్ : కృష్ణయ్య, పెద్ద మారూర్(గ్రా),
వీపనగండ్ల(మం), కొల్లాపూర్(తా), మహబూబ్ నగర్.